



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వ్యవసాయ కూలీల మృతిపై

**సీఎం చంద్రబాబు విచారం**

3

**లోకేష్, ఇతర మంత్రుల దిగ్భ్రాంతి**

5




# వచ్చే ఏడాదికి 5.5 కోట్ల మొక్కలు!

- 2029 నాటికి 37 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం
- 2047నాటికి రాష్ట్రంలో 50 శాతాన్ని కవర్ చేయాలి
- ఇదీ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- చెట్లు పెంచనివారు.. స్వచ్ఛమైన గాలిని ఆశించడం తగునా?
- సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహదపడాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు
- అటవీ, పర్యావరణ శాఖ సలహాదారుగా అంకారావు నియామకం
- ఒక్కరోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం
- అనంతవరంలో డిప్యూటీ సీఎంతో కలిసి మొక్కలు నాటిన ముఖ్యమంత్రి

2

# రైతుకు ధైర్యం చెప్పండి



- సేద్యానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యాలు
- మద్దతుధరల కల్పనకు సర్కారు శ్రమిస్తోంది
- అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నాణ్యత చూడండి
- నేటినుంచే పొగాకు కొనుగోలుకు చర్యలు
- మామిడి, కోకో పంటలపైనా లోతైన చర్చ
- ఏ పంటలు వేయాలో అధికారులే సూచించాలి
- ధరలు లేనపుడు ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించాలి
- వ్యవసాయ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కోకో, మామిడి, పొగాకు గిట్టుబాటు ధరలపై సమీక్ష

3

## స్వచ్ఛాంధ్ర మన సంకల్పం

- సీఎం చంద్రబాబు నాయుడు

2

3

## నేటి 'సీడ్ రాఖీ'యే.. రేపటి పచ్చని ప్రకృతి: సీఎం

## పుడమితల్లిని కాపాడుకుందాం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- మంత్రి లోకేష్ పిలుపు

5

బలమైన నాయకత్వం, ఉన్నత విలువలు..

## హెరిటేజ్ అభివృద్ధికి మూలస్తంభాలు

- మరింత ఉజ్వలంగా సంస్థ భవిష్యత్
- విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఆకాంక్ష
- 34వ ఫౌండేషన్ డేలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మంత్రి
- పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన యువనేత

5



ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ముఖ్యనగరాల్లో

## ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- ఈ నెల 6 నుంచి 11 వరకు వివిధ నగరాల్లో కార్యక్రమాలు
- పాల్గొంటున్న టీడీ జనార్థన్, నందమూరి రామకృష్ణ, సోమిరెడ్డి, బోడే ప్రసాద్, తదితరులు

9

## రాష్ట్రంలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి

- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ వెల్లడి
- అట్టహాసంగా మసులా బీచ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం
- ఆకట్టుకున్న అమరావతి ఐకానిక్ టవర్, 100 అడుగుల జాతీయపతాకం

8



## విద్యార్థి దశలోనే యోగా శిక్షణ తప్పనిసరి చేసేలా చట్టం



- యోగాను పాఠ్యాంశం చేసే అంశంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ
- విద్యార్థి దశలో యోగా అలవడితే అదే వారి జీవన విధానం అవుతుంది
- ఆరోగ్య, ఆనంద, స్వర్ణాంధ్ర సాకారానికి నాంది పలుకుతుంది
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు

6

## 31 కేసులున్న జగన్‌ను ఎక్కడ, దేనితో కొట్టాలి

- జగన్ రెడ్డిపై ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి ఫైర్
- తెనాలిలో పిచ్చివాడిలా మాట్లాడిన జగన్ రెడ్డి
- కరడుగట్టిన నేరగాళ్లను చిన్నపిల్లలు, అమాయకులంటారా..
- చంద్రబాబు గురించి మాట్లాడేప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి

7

# వచ్చే ఏడాదికి 5.5 కోట్ల మొక్కలు!

- 2029 నాటికి 37 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం
- 2047నాటికి రాష్ట్రంలో 50 శాతాన్ని కవర్ చేయాలి
- ఇదీ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- చెట్లు పెట్టనివారు.. స్వచ్ఛమైన గాలిని ఆశించడం తగునా?
- సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహదపడాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు
- అటవీ, పర్యావరణ శాఖ సలహాదారుగా అంకారావు నియామకం
- ఒక్కరోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం
- అనంతవరంలో డిప్యూటీ సీఎంతో కలిసి మొక్కలునాటిన ముఖ్యమంత్రి




అమరావతి (చైతన్య రథం): 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలి. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. చెట్లను పెంచనివారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా? పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

### 2047నాటికి 50శాతం పచ్చదనం

'ఒక్కరోజే కోటి చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోంది. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. రాష్ట్రంలో 37,421 చదరపు కిలోమీటర్ల పరిధిలో అడవులున్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో ఇది 23శాతం. అటవీయేతర ప్రాంతంలోని పచ్చదనంతో కలిపి రాష్ట్రంలో 30.05శాతం పచ్చదనముంది. దీన్ని 2047నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నాం. పచ్చదనంలో మనం దేశానికే ఆదర్శంగా నిలవాలి. గత పాలకులు ఫోటోల కోసమే చెట్లు నాటేవారు. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు కురవడం తగ్గిపోయింది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. సాగు ప్రమాదంలో పడుతోంది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

### నా మనసుకు దగ్గరగా పర్యావరణ శాఖ

'గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నాడంటే కింద రోడ్ల పక్కనున్న చెట్లు నరికేసేవారు. మేం పర్యటనలకు వస్తుంటే ఎక్కడైనా చెట్లు నరుకుతున్నారా? చెట్లు పెంచడం మన బాధ్యత... నరకడం దుర్మార్గం. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే జైళ్లలో పెడతారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరక్కూడదు. వనజీవి రామయ్య నా దగ్గరకు ఎప్పుడొచ్చినా మొక్క తెచ్చేవారు. ఆయన జీవితమంతా ఊరూరా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఆయన మనందరికీ స్ఫూర్తి. నా చిన్నతనంలో మా గ్రామంలో కేశవనాయుడు అనే సామాజిక కార్యకర్త కూడా అడవులు నరక్కుండా తీసుకున్న చర్యలు నాలో స్ఫూర్తినింపాయి. అలాగే నా మనసుకు దగ్గరైన పర్యావరణ శాఖను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించడం సంతోషాన్నిస్తోంది' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

### 'సీడ్ రాఖీ'తో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహదపడాలి

ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. ప్రకృతిని నాశనం చేస్తోంది. పశువులు ప్లాస్టిక్ తింటే.. వాటి పాలు మనం తాగుతున్నాం. కుళ్లిన చికెన్‌ను చేపలకు మేతగా వేస్తున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా... స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. చెత్తనుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. చెత్తనుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం. గుంటూరు, విశాఖలో చెత్తనుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం దీనిపైన నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పట్టణాల్లో 90 శాతం పొడిచెత్తను ఎనర్జీకి ఉపయోగిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో వేస్ట్ కంపోస్టు కేంద్రాలు నెలకొల్పాం. రీ సైక్లింగ్ కింద ఇప్పటికే 87 మున్సిపాలిటీల్లో 157 రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది అక్టోబర్ 2నాటికి 17 కార్పొరేషన్లు, వచ్చే ఏడాది జూన్ 5నాటికి మొత్తం రాష్ట్రాన్ని 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితం'గా మార్చుతాం. 175 నియోజకవర్గాల్లోనూ నగర వనాలు ఏర్పాటు చేస్తాం. మీ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను ఆడబిడ్డలంతా కట్టాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

### సుందర నగరంగా అమరావతి

టీడీపీ, జనసేన, బీజేపీ ఏపీలో చరిత్ర సృష్టించి నిన్నటికి ఏడాది పూర్తయింది. విధ్వంసంనుంచి రాష్ట్ర పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నాం. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళుతున్నాం. అమరావతి రాజధాని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుంది. దేవతల రాజధానిలో మనం ఉంటడం అదృష్టం. సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు సహా అనేక దేశాల గార్డెన్లు అమరావతిలో పెంచుతాం. ఒకప్పుడు కరెంటులేని స్థితినుంచి... ఇప్పుడు మీఇంటి పైనుంచి కరెంటు ఉత్పత్తిచేసే స్థాయికి చేరుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లు ఉచితంగా అమరుస్తాం. గ్రీన్ ఎనర్జీలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### సలహాదారుగా అంకారావు

ఈ నెల 21న ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాం. అక్కడ ఒకేరోజు 5 లక్షలమంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లమంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేస్తాం. యోగా మన జీవితంలో భాగం కావాలి. ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. నల్లమల అడవులను పరిరక్షిస్తున్న కొమెర అంకారావును అడవులు, పర్యావరణ శాఖ సలహాదారుగా నియమిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు వేదికనుంచే ప్రకటించారు.

## స్వచ్ఛాంధ్ర మన సంకల్పం

*- సీఎం చంద్రబాబు నాయుడు*

అమరావతి (చైతన్య రథం): 'ప్రకృతి ఏ ఒక్కరి సొత్తూ కాదని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద'ని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'అడవులను కాపాడుకోవడం, జలవనరులను సంరక్షించుకోవడం మన కర్తవ్యం. అందుకే ప్రభుత్వం పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నా. మంచి పరిసరాలు ఉంటేనే మంచి ఆరోగ్యం ఉంటుంది.


అందుకే స్వచ్ఛ భారత్‌లో భాగంగా మనం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. చెత్తను ఇంధనంగా మారుస్తూ ప్రకృతిని కాపాడుతున్నాం. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ప్లాస్టిక్ పొల్యూషన్ నిర్మూలన అంశాన్ని థీమ్‌గా తీసుకున్నారు.

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మన వంతు బాధ్యతగా పనిచేద్దాం. పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకుందాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# రైతుకు ధైర్యం చెప్పండి

- సేద్యానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యాలు
- మద్దతుధరల కల్పనకు సర్కారు శ్రమిస్తోంది
- అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నాణ్యత చూడండి
- నేటినుంచే పొగాకు కొనుగోలుకు చర్యలు
- మామిడి, కోకో పంటలపైనా లోతైన చర్చ
- ఏ పంటలు వేయాలో అధికారులే సూచించాలి
- ధరలు లేనపుడు ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించాలి
- వ్యవసాయ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కోకో, మామిడి, పొగాకు గిట్టుబాటు ధరలపై సమీక్ష





అమరావతి (చైతన్య రథం): రైతు ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రాధాన్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సేద్యంపరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం ఉందన్న భరోసా రైతులకు కల్పించాలని సీఎం చంద్రబాబు అదికారులకు సూచించారు. వ్యవసాయానికి ప్రభుత్వం అండగా ఉందనే భరోసా రైతులకు కలిగించాలని దిశానిర్దేశం చేశారు. కోకో, మామిడి, పొగాకుపంట ఉత్పత్తుల గిట్టుబాటు ధర, కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. హార్టికల్చర్, ఆక్వాకల్చర్, ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్న విషయాన్ని గుర్తు చేస్తూనే.. అనుకున్న సమయంలో సాయం చేయడంతో పాటు, ఫీల్డ్‌కువెళ్లి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని, ఏవిషయంలోనూ రైతుల్లో అసంతృప్తి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సమస్యలను ముందుగానే అంచనా వేసి, అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కోకో పాలసీ తేవడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్తూ.. పంట ఉత్పత్తుల్లో మంచి నాణ్యత ఉండేలా రైతుల్ని చైతన్యపర్చాలని అధికారులకు సూచించారు. ఏ వ్యవసాయ ఉత్పత్తి అయినా అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గకుండా ఉండేలా చూడాలి. ఎఫ్‌పీవోలు, ఎంఎస్ఎంఈలు నెలకొల్పేలా... ప్రాసెసింగ్ జరిగేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

**పొగాకు కొనుగోళ్లపై కీలక ఆదేశాలు**

రాష్ట్రంలో ఎఫ్‌సీవీ పొగాకు రకాన్ని ఎన్ని ఎకరాల్లో సాగు చేయాలనేది టుబాకో బోర్డు నిర్ణయించాలని సూచించారు. వైట్ బర్లీ పొగాకు రకాన్ని ఒప్పందం మేరకే సాగు చేయించి కంపెనీలే కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్డీ బర్లీ (బ్లాక్ బర్లీ) రకానికి ప్రత్యామ్నాయంగా ఆయా గ్రామాల్లో రైతులతో వ్యవసాయ శాఖ అధికారులు చర్చించి అపరాలు, చిరుధాన్యాలు పండించేలా ప్రోత్సహిస్తే.. మద్దతు ధర సమస్యను కొంతవరకు పరిష్కరించుకోగలుగుతామన్నారు. పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు... ఈ ఏడు మార్కెట్ యార్డులను పొగాకు కొనుగోలు కోసం ఇప్పటికే సిద్ధం చేశారని, వెంటనే కొనుగోళ్లు మొదలు కానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హెచ్డీ బర్లీ పొగాకును ఐటీసీ, జీపీఐ కలిసి 25 మిలియన్ కేజీల వరకు కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. హెచ్డీ బర్లీ పొగాకులో సెకెండ్ గ్రేడ్, థర్డ్ గ్రేడ్ రకాలు కొనేందుకు కంపెనీలు ఆసక్తి చూపించడం లేదన్న సమాచారం తనకు అందిందని అంటూనే.. సమస్యను పరిష్కరించేందుకు కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

మామిడి పంటపై సమీక్షలో.. 43 వేల మెట్రిక్ టన్నుల మామిడి పల్ప్ నిల్వలు ప్రాసెసింగ్ కంపెనీల దగ్గర నిలిచిపోయిన విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి అధికార్లు తీసుకొచ్చారు. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీకో తదితర సంస్థలనుంచి మామిడి ప్రాసెసింగ్ కంపెనీలకు ఆర్డర్లు రాకపోవడం వల్ల సమస్య ఉత్పన్నమైందని వివరించారు. వ్యాపారులు కేజీ మామిడి రూ.12కి తక్షణం కొనుగోలు చేయాలని, వ్యాపారులు కనీసం రూ.8చెల్లిస్తే... రాష్ట్ర ప్రభుత్వం కేజీకి రూ.4 రైతులకు నేరుగా చెల్లిస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. అయితే రైతులు, ట్రేడింగ్ కంపెనీలు, ప్రాసెసర్లు అందరినీ రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. రైతులు, ట్రేడర్, ప్రాసెసర్... రికార్డులు మెయింటైన్ చేయాలని అధికార్లకు సూచించారు.

కోకోపై సమీక్షిస్తూ.. ఇప్పటికే రైతుల దగ్గరనుంచి 465 మెట్రిక్ టన్నులు కోకో కొనుగోలు చేయగా, ఇంకా 745 మెట్రిక్ టన్నుల కోకో ఉత్పత్తి రైతుల దగ్గర మిగిలివుందని అధికార్లు వివరించారు. రైతులకు కనీసం కేజీకి రూ.500 గిట్టుబాటు అయ్యేలా చూడాలని నిర్ణయిస్తూ.. కంపెనీలు కేజీ రూ.450 చెల్లిస్తుండగా, అదనంగా మరో రూ.50 రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న విషయాన్ని సమీక్షలో చర్చించారు.

పంటలు, రెయిన్ ఫాల్, డిమాండ్, వాటర్ సేవింగ్‌వంటి డేటాను దృష్టిలో పెట్టుకుని రైతులు ఏయే పంటలు సాగుచేయాలో ముందుగానే రైతులకు అధికారులు సూచించాలని సీఎం ఆదేశించారు. క్రాప్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని, అందుకు ఉపగ్రహ సమాచారాన్ని వినియోగించి.... డిమాండ్‌ను అంచనావేసి.. వ్యవసాయం లాభసాటి చేయాలని సీఎం సూచించారు. అనుకోని పరిస్థితుల్లో ధర రాకుంటే ప్రభుత్వం ఆదుకునేలా ఉండాలని, శుక్రవారంనుంచే పొగాకు, మామిడి, కోకో కొనుగోళ్లు ముమ్మరం కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతమున్న 116 రైతు బజార్లను 200కి పెంచాలని, మొబైల్ మార్కెట్లటూ ప్రవేశపెడదామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆగ్రో ప్రాసెసింగ్ వృద్ధి చెందేలా చూడాలంటూనే.. సంక్షోభ సమయంలోనే తెలివిగా కష్టపడాలని అధికారులకు సూచించారు. పీఎం కిసాన్ డేటాకు అనుగుణంగా అన్నదాత జాబితాను రూపొందించి పొరపాట్లు దొర్లకుండా చూడాలన్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం అండగా ఉందనే భరోసా రైతులకు కలిగించాలని, సమస్య పరిష్కారమయ్యేవరకు అధికారులు, మంత్రులు ప్రజల్లోకి వెళ్తూ ఉండాలని ఆదేశించారు. క్రాప్ డేటా పకడ్బందీగా తయారు చేయాలని సూచిస్తూ.. ప్రభుత్వ సాయం దళారులకు, వ్యాపారులకు కాకుండా రాష్ట్ర రైతాంగానికి అందేలా చూడాలని జాగ్రత్తలు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పనకు సాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. పొగాకు విషయంలో పొగాకు బోర్డు.... బోర్డు తిప్పేసేలా వ్యవహరించకూడదని హెచ్చరిస్తూనే.. రైతులను సరైన రీతిలో మార్గదర్శనం చెయ్యాలని కోరారు. ధరలు లేనప్పుడు ప్రత్యామ్నాయ పంటల వైపునకు రైతులను మళ్లించే బాధ్యత వ్యవసాయ శాఖదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ఎంపీలు.. సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి పామాయిల్‌పై కేంద్రం తగ్గించిన దిగుమతి సుంకం రైతులకు ఏవిధంగా నష్టపరుస్తుందో చెప్పి, ఆ నిర్ణయం వెనక్కి తీసుకునేలా ఒప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## నేటి 'సీడ్ రాఖీ'యే.. రేపటి పచ్చని ప్రకృతి: సీఎం

అమరావతి (చైతన్య రథం): "సీడ్ రాఖీ" ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అడబిడ్డలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'మీ సోదరుల జన్మ నక్షత్రానికి తగిన చెట్టు విత్తనాలతో రూపొందించిన 'సీడ్ రాఖీ'ని కట్టమని ఆడబిడ్డలను కోరుతున్నాను. మీరు కట్టే సీడ్ రాఖీ తరువాత కాలంలో నేలతల్లిని చేరి మొక్కగా మారుతుంది. ఇది మీ అన్నదమ్ములకు శుభం చేకూర్చడమే కాదు... పర్యావరణానికి హితంగా కూడా ఉంటుంది. ఈరోజు రాజధాని అమరావతి ప్రాంతమైన అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొని కోటి మొక్కల వన మహోత్సవాన్ని ప్రారంభించాను. వచ్చే పర్యావరణ దినోత్సవానికి రాష్ట్రంలో ఐదున్నర కోట్ల మొక్కలు నాటి సంరక్షించాలని సంకల్పించాం. దీనికి 'సీడ్ రాఖీ' కార్యక్రమంతో మద్దతివ్వాలని మహిళలకు విన్నవిస్తున్నాను' అని సీఎం చందబాబు పిలుపునిచ్చారు.



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రాజధాని ప్రాంతం అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి.. వన మహోత్సవ సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడారు

## వ్యవసాయ కూలీల మృతిపై సీఎం చంద్రబాబు విచారం

అమరావతి (చైతన్య రథం): నెల్లూరు జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండలం ఏఎస్‌పేట అడ్డరోడ్డు వద్ద కారు– ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి చెందడం బాధాకరమన్నారు. పొట్టకూటి కోసం వ్యవసాయ పనులకు వెళ్తున్న పొగాకు కూలీలు రోడ్డు ప్రమాదంలో మరణించడం ఆవేదన కలిగించిందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

చైతన్యరథం




# పచ్చ..పచ్చగా!

రాజధాని గ్రామం అనంతవరంలో వనమహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు. వచ్చే వనమహోత్సవానికి రాష్ట్రంలో ఐదున్నర కోట్ల మొక్కలు పెంచాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు. ఆడబిడ్డలు సీడ్ రాఖీలతో పర్యావరణానికి దోహదపడాలన్నారు.

















# బలమైన నాయకత్వం, ఉన్నత విలువలు..

# హెరిటేజ్ అభివృద్ధికి మూలస్తంభాలు

**మరింత ఉజ్వలంగా సంస్థ భవిష్యత్ - విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ ఆకాంక్ష - 34వ ఫౌండేషన్ డేలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మంత్రి**

***- పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన యువనేత***

అమరావతి (చైతన్యరథం): దృఢమైన నాయకత్వం, విలువలతో రాజీపడని వైఖరితో హెరిటేజ్ సంస్థ ప్రస్థానం మరింత విజయవంతంగా సాగాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. హెరిటేజ్ సంస్థ 34వ ఫౌండేషన్ దినోత్సవానికి గురువారం ప్రత్యేక అతిథిగా మంత్రి లోకేష్ హాజరయ్యారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్క నాటారు. అనంతరం ఎక్స్‌లో తన ఆనందాన్ని పంచుకున్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ దినోత్సవానికి ప్రత్యేక అతిథిగా హాజరు కావడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు స్థాపించిన హెరిటేజ్ ఫుడ్స్.. ఇటు రైతులకు సాధికారత కల్పిస్తూ.. అటు వినియోగదారులకు అందుబాటు ధరలతో గేమ్-ఛేంజర్‌గా నిలిచింది. ఈ సంస్థ పూర్వ ఉద్యోగిగా చెప్పుకోవడం గర్వంగా భావిస్తున్నాను. నా పాత స్నేహితులు, సహోద్యోగులతో తిరిగి కలవటం ఆనందంగా ఉంది. ఈ సంస్థను నడిపిస్తున్న బలమైన నాయకత్వం, అత్యున్నత విలువలు నాకు ఇప్పటికీ ఉత్తేజం కలిగిస్తున్నాయి. వారి అంకితభావానికి అభినందనలు. నమ్ముకున్న విలువలతో రాజీ పడకుండా హెరిటేజ్ సంస్థ అభివృద్ధిలో దూసుకెళుతూ మన దేశ వృద్ధికి కూడా గణనీయంగా దోహదపడుతుందని నేను విశ్వసిస్తున్నాను. హెరిటేజ్ భవిష్యత్ మరింత ఉజ్వలంగా వెలగాలని కోరుకుంటున్నాను. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున జరిగిన ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా, చిరస్మరణీయంగా ఉంచుకునేందుకు తాను ఒక మొక్కను నాటానని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.















# పుడమితల్లిని కాపాడుకుందాం

**- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**- మంత్రి లోకేష్ పిలుపు**

అమరావతి (చైతన్యరథం): కన్నతల్లి లాంటి పుడమితల్లిని కాపాడుకుందామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరం బాధ్యతగా తీసుకుందామన్నారు. ప్రకృతికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను విడనాడదాం.

ప్రపంచ పర్యావరణ దినోత్సావాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవనన్న ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నాం. ఇందులో భాగంగా ఒక్కరోజే రికార్డు స్థాయిలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం. వనమహోత్సవంలో ప్రతిఒక్కరం భాగస్వాములవుదాం. మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందామంటూ అందరికీ మంత్రి లోకేష్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో కూలీల మృతి

**మంత్రి లోకేష్ విచారం - మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా**

అమరావతి (చైతన్యరథం): నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం ఏఎస్ పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు గ్రేడింగ్ కోసం కూలీలు ఆటోలో వెళ్తుండగా కారు ఢీకొని మృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించామన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**మంత్రుల సంతాపం**

పొగాకు గ్రేడింగ్ కోసం వెళ్తున్న కూలీలు మృతుచెందడంపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై జిల్లా అధికారులతో ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రావాణా శాఖ అధికారులను ఆదేశించారు.

# విద్యార్థి దశలోనే యోగా శిక్షణ తప్పనిసరి చేసేలా చట్టం

- యోగాను పాఠ్యాంశం చేసే అంశంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ
- విద్యార్థి దశలో యోగా అలవడితే అదే వారి జీవన విధానం అవుతుంది
- ఆరోగ్య, ఆనంద, స్వర్ణాంధ్ర సాకారానికి నాంది పలుకుతుంది
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు



అమరావతి (చైతన్యరథం): ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రకు నాంది పలికేలా యోగా ప్రతి ఒక్కరి జీవన విధానం అయ్యేలా విద్యార్థి దశలోనే యోగా శిక్షణను తప్పని సరి చేసేలా చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకూ యోగాను పాఠ్యాంశంగా చేసే అంశంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని ఆయన తెలిపారు. యోగాంధ్రా-2025 కార్యక్రమంలో భాగంగా గురువారం అమరావతిలోని రాష్ట్ర శాసన సభ ప్రాంగణంలో శాసనసభ ఉద్యోగులకు యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మానవాళి యావత్తూ ఆరోగ్యంగా సుఖ శాంతులతో జీవనం సాగించాలనే సత్సంకల్పంతో భారతీయ రుషులు ప్రపంచానికి అందజేసిన సనాతన కార్యక్రమం యోగా అన్నారు.

అయితే నేటి ఆధునిక సమాజంలో మానవుడు యాంత్రిక జీవన విధానాన్ని అనుసరించడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించే యోగా కార్యక్రమం కనుమరుగు అయిపోతున్నదన్నారు. ఈ యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్నారన్నారు. విశాఖపట్నం వేదికగా ఆర్‌కే బీచ్ నుండి భీమిలి వరకూ నిర్వహించే ఈ వేడుకల్లో దాదాపు ఐదు లక్షల మంది పాల్గొంటున్నారని, అందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలిపేందుకు, అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో వారిని భాగస్వాములు చేసేందుకు గత నెల 21 నుండి ఈ నెల 21 వరకూ యోగాంధ్రా-2025 కార్యక్రమాలను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని, యోగాను అభ్యసిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు.

రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కె. రఘు రామకృష్ణరాజు మాట్లాడుతూ పూర్వీకులు మనకు అందజేసిన యెగాభ్యాసాలు కాల క్రమేణా కనుమరుగు అయ్యే పరిస్థితులు ఏర్పాడుతున్నాయని, అటు వంటి ఉత్తమ ప్రక్రియలను తిరిగి సంగ్రహించే కార్యక్రమం రాష్ట్రంలో మొదలైందన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను పాఠ్యాంశంగా చేర్చితే మంచి ఫలితాలు ఉంటాయని, అందుకు తగ్గట్టుగా చట్టాన్ని రూపొందించే అంశంపై దృష్టి సారిస్తామని తెలిపారు. గత నెల 21 నుండి ఈ నెల 21 వ తేదీ వరకు యోగాంధ్రా-2025 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. ప్రపంచ దృష్టిన అకర్షించే విధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21 న విశాఖపట్నం ప్రధాన వేదికగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దేశ పధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్నారన్నారు.

అనంతరం ఆయూష్ శాఖ నుండి వచ్చిన వైద్యాధికారులు డా.రామానందం, డా.రత్న ప్రియదర్శిని.. శాసన సభ ఉద్యోగులకు యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, ఉపకార్యదర్శులు కె.రాజకుమార్, వనితా రాణి, అసిస్టెంట్ సెక్రటరీ ఆర్.శ్రీనివాసరావు, తదితరులతో పాటు శాసనసభ ఉద్యోగులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడాదిలో కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం



- గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటన అంటే మొక్కలు నరికారు
- మాది మొక్కలు నాటే ప్రభుత్వం, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్యరథం): మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు ఇచ్చారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నియోజకవర్గంలోని జే పంగలూరు మండలంలోని చందలూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపు నిచ్చారు. మొక్కలపై అందరూ మక్కువ పెంచుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ పర్యటనల్లో వందల మొక్కలను నరికేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్య, వన పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు. వన మహెూత్సవంలో భాగంగా సీఎం చంద్రబాబు చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక పండుగలా చేపట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. అనంతరం పంగులూరు మండలంలోని జనకవరం గ్రామంలో ఇటీవల చనిపోయిన రైతు కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కార్యకర్తల కుటుంబాలను మంత్రి గొట్టిపాటి పరామర్శించారు.

### కార్యకర్తల కుటుంబానికి ఆర్థిక సాయం

కొరిశపాడు మండలం, తమ్మవరం గ్రామంలో వెంకట్రావు అనే పార్టీ కార్యకర్త ఇటీవలే ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను మంత్రి గొట్టిపాటి పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. తెలుగుదేశం కార్యకర్తలందరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, తద్వారా వచ్చే ఇన్సూరెన్స్ కవరేజ్‌కి ప్రతి ఒక్కరూ అర్హులవుతారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అద్దంకి నియోజకవర్గ పరిధిలో... ఈ మధ్య కాలంలో వివిధ కారణాలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి... వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు పార్టీ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# హజ్‌లో 1618 మంది రాష్ట్ర యాత్రికులు

- పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తి
- సమన్వయంతో హజ్ యాత్రికులకు అన్ని ఏర్పాట్లు
- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రం నుంచి హజ్ కు వెళ్లిన యాత్రికులందరూ గురువారం పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తిచేశారని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన మొత్తం 1618 మంది యాత్రికులు, పవిత్ర మక్కా నుండి బయలు దేరి, మీనా క్యాంపునకు, అక్కడి నుండి పవిత్ర అరాఫత్ మైదానానికి సురక్షితంగా చేరుకుని అరాఫత్ ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి చేసుకున్నార న్నారు. గురువారం రాత్రికి ముజ్దలిఫాలో బస చేసి, శుక్రవారం ఉదయం మీనా చేరుకొని తదుపరి హజ్ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. హజ్ యాత్రలో మొత్తం కార్యక్రమాల్లో రాష్ట్ర యాత్రికులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున సౌదీ అరేబియాలోని ఇండియన్ కాన్సులెట్ జనరల్ తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్‌స్పెక్టర్లు, హాజీలతో అనుసంధానం చేయడం వలన హజ్ యాత్రికులకు సౌలభ్యంగా మారిందని ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ తెలిపారు.

# 31 కేసులున్న జగన్‌ను ఎక్కడ, దేనితో కొట్టాలి

- జగన్ రెడ్డిపై ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి ఫైర్
- తెనాలిలో పిచ్చివాడిలా మాట్లాడిన జగన్ రెడ్డి
- కరడుగట్టిన నేరగాళ్లను చిన్నపిల్లలు, అమాయకులంటారా..
- చంద్రబాబు గురించి మాట్లాడేప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. గంజాయి బ్యాచ్‌ని, పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నం చేసిన నేరగాళ్లను, మహిళలపై అత్యాచారాలు చేసిన క్రిమినల్స్‌నుద్దేశించి చిన్న పిల్లలని చెప్పటం జగన్‌కే చెల్లిందన్నారు. కరడు గట్టిన నేరగాళ్లను పరామర్శించేందుకు వెళ్లటమే కాకుండా వాళ్లు అమాయకులని చెప్పటం జగన్ దిగజారుడుతనాన్ని వెల్లడిస్తోందని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆనం రమణారెడ్డి మాట్లాడుతూ నేరగాళ్ల పరామర్శకు తెనాలి వెళ్లిన జగన్ రెడ్డి.. అక్కడ సీఎం చంద్రబాబు గురించి అవాకులు, చెవాకులు పేలారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గురించి మాట్లాడేటప్పుడు మాటలు జాగ్రత్తగా రావాలన్నారు. మా అధినేతను నడిరోడ్డుపై కొట్టాలన్న నిన్ను దేనితో కొట్టాలి. 31 కేసులు ఉండి విచారణకు వెళ్లకుండా వాయిదాలతో తప్పించుకుంటున్న నిన్ను దేనితో కొట్టాలి.. చెప్పుతో కొట్టాలా.. అని జగన్ పై మండిపడ్డారు. జగన్ రెడ్డి ఓడిపోయి సంవత్సరం దాటింది. సరైన మందులు వాడుతూంటే పిచ్చి ముదిరేది కాదు. ఇప్పుడు పిచ్చి ఎక్కువై ఏదేదో మాట్లాడుతున్నాడు. తెనాలిలో ముగ్గురు నేరగాళ్లపై పెట్టినవి దొంగ కేసులు అంటున్నాడు. వారిమీద కొన్ని కేసులు జగన్ హయాంలోనే పెట్టారు. వారికోసం జగన్ రెడ్డి తెనాలి వెళ్లినప్పుడు అక్కడి జనం జగన్‌ను ఛీ కొట్టారు. అసలు జగన్ రెడ్డికి సిగ్గుందా? ఇంగిత జ్ఞానం ఉందా? అమ్మాయిలను రేప్ చేసినోడిని, పోలీస్ కానిస్టేబుల్ పై హత్యయత్నం చేసిన వాన్ని పరామర్శిస్తాడా? విద్యార్థి మీద హత్యప్రయత్నం చేసినవాడిని వెళ్లి పరామర్శిస్తాడా? వైసీపీ కార్యకర్తలకు జగన్ రెడ్డి నేర్పే విలువలు ఇవేనా? మీరు నేరాలు చేయండి.. జైలుకు వెళితే నేను వచ్చి పరామర్శిస్తా అని చెబుతున్నాడా? సంఘ విద్రోహ పనులు చేస్తూ మళ్లీ పోలీసుల మీద విమర్శలు చేస్తారా? హత్యాయత్నం, రేపులు చేస్తే పోలీసులు ఊరుకోవాలా? ఆ పార్టీ నాయకులు కూడా జగన్ మాదిరిగానే తయారయ్యారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో పోలీసులపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చాలా దురుసుగా ప్రవర్తించాడు. పళ్లు కొరుకుతూ బెదిరించాడు. పళ్ళు ఊడగొడతారు జాగ్రత్త. జగన్ ఒక దొంగ. ఆయన చుట్టూ ఉండే బ్యాచ్ అంతా దొంగ బ్యాచే అని ఆనం దుయ్యబట్టారు.

**జగన్ పెట్టిన తప్పుడు కేసులే..**

చంద్రబాబును రోడ్డుపై కొట్టాలన్న జగన్ వెంటనే ఆయనకు క్షమాపణ చెప్పాలి. జగన్ మీద 31 కేసులు ఉన్నాయి. అందులో ఈడీ కేసులు 7 , సీబీఐ కేసులు 11. అంతే కాకుండా 3,452 సార్లు కోర్టు వాయిదాలు తీసుకున్నావు. ఇది ఒక వరల్డ్ రికార్డు. హరీష్ సాల్వే, అభిషేక్ సాంఘ్వీ, ముకుల్ రోహత్గీ లాంటి పెద్ద పెద్ద లాయర్లను పెట్టుకొని జైల్‌కు వెళ్లకుండా తప్పించుకొని.. దశాబ్దం దాటినా ఈ రోజుకు కూడా కేసులు విచారణకు రాకుండా మేనేజ్ చేస్తున్నావు. ఒక్కొక్క లాయర్‌కు గంటకు రూ.12 నుండి 25 లక్షల వరకు ఫీజులు చెల్లిస్తున్నావు. యావరేజ్‌గా లీగల్ ఫీజుల కోసమే జగన్ రెడ్డి రూ. 6,904 కోట్లు ఖర్చు పెట్టాడు. జగన్ రెడ్డి కేసులు మొదలై 5వేల రోజులు అయింది. ఇంత వరకూ ఒక్క కేసులో కూడా విచారణ మొదలు కాలేదు. జగన్‌రెడ్డికి దమ్ముంటే కోర్టుకు వెళ్లి తన కేసులపై విచారణ జరిపించుకుని నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. తన కేసులపై విచారణ పూర్తి చేయమని కోర్టును కోరే ధైర్యం లేని జగన్‌కు.. తెలుగుదేశం పార్టీ గురించి కాని, పార్టీ విధానాల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? ఇన్ని కేసులు పెట్టుకొని, ఇన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్న జగన్ రెడ్డి చంద్రబాబును రోడ్డుమీద కొట్టాలంటూ మాట్లాడటానికి సిగ్గుండాలి. చంద్రబాబు మీద ఉన్న కేసులన్నీ జగన్‌రెడ్డి పెట్టిన తప్పుడు కేసులే. పేదలకు ఉచిత ఇసుక ఇచ్చిన దానికి ఒక కేసు, పుంగనూరుకు బాబు వెళ్లినప్పుడు ఒక కేసు, పబ్లిక్ మీటింగ్‌లో జనాలను ఇబ్బంది పెట్టారని ఒక కేసు, లౌడ్ స్పీకర్లు వాడారని ఒక కేసు, కరోనాపై సోషల్ మీడియాలో అవగాహన కల్పించిన దానికి ఒక కేసు పెట్టారు. ఇలా అన్ని దొంగ కేసులు పెట్టి మళ్లీ చంద్రబాబు గురించి మాట్లాడుతారా? జగన్‌రెడ్డి నీతి, నిజాయితీల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆనం మండిపడ్డారు.

**విచారణ కోసం అడుగు**

ఇక జగన్ పాలనలో జరిగిన కుంభకోణాల్లో అరెస్టయిన వారందరూ పోలీసులు విచారణలో ఏదడిగినా గుర్తు లేదు, తెలియదు, మర్చి పోయాము అని సాకులు చెబుతున్నారు. మరి జగన్ కేసులన్నీ 2004-2009 మధ్య జరిగినవే. ఇన్ని సంవత్సరాలయినా నీ కేసులు విచారణకు రావటం లేదు. ఇంకా ఎన్ని రోజులు కావాలి? ఎంతమంది హైకోర్టు జడ్జీలు మారారు, ఎంతమంది సుప్రీంకోర్టు జడ్జీలు మారారు? నువ్వు మొగాడివి అయితే.. వాయిదాలు వద్దు.. విచారణ జరిపి ఆరు నెలల్లో నా కేసు తీర్పు ఇవ్వండి అని అడుగు. దీనికి కూటమి ప్రభుత్వం సపోర్ట్ చేస్తుంది. నీ కేసులు తేల్చుకునే దమ్ము లేదు కాని మళ్లీ మా గురించి మాట్లాడుతావా? సీఎం చంద్రబాబు గురించి, మంత్రి లోకేష్ గురించి మాట్లాడేప్పుడు ముందు నీకేసులు గురించి తేల్చుకుని రా. నీ కేసుల్లో విచారణ జరపమని అడిగే దమ్ము, ధైర్యం లేని జగన్ రెడ్డికి టీడీపీ గురించి మాట్లాడే హక్కు లేదని ఆనం రమణారెడ్డి స్పష్టం చేశారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణతో యువతకు ఉపాధి

- యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ఉద్యోగావకాశాల కల్పన
- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఉద్ఘాటన
- సంస్థ కార్యాలయంలో చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో వారు ముందుకు సాగేలా చేయడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) లక్ష్యమని సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తెలిపారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బూరుగుపల్లి శేషారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శేషారావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- 2047 విజన్‌కు అనుగుణంగా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా రంగాలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు, గ్రామీణ యువత కోసం డిజిటల్ ఇంటర్న్‌షిప్, తదితర కార్యక్రమాలను అమలు చేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజాహిత పాలనా విధానం.. ఏపీఎస్ ఎస్‌డీసీ పనితీరుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. వారి మార్గనిర్దేశత్వంలో పనిచేస్తూ, యువతకు శిక్షణను అందించటం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సమానత్వాన్ని కల్పించే లక్ష్యంతో మహిళలు, గ్రామీణ యువత, టెక్నాలజీకి దూరంగా ఉన్నవారందరికీ ఇంటింటికీ నైపుణ్య శిక్షణ తీసుకెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

**మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు**

నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ శేషారావును వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎండీ, సీఈవో జీ. గణేష్ కుమార్, కార్యనిర్వాహక సంచాలకులు, సలహాదారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతి నిధులు, పరిశ్రమల భాగస్వాములు, విద్యా రంగానికి చెందిన ప్రముఖులు అభినందించారు.

**సంతోషంగా ఉంది: మంత్రి దుర్గేష్**

ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బూరుగుపల్లి శేషారావుని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలిసి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్‌గా బూరుగుపల్లి శేషారావు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తారని, తమకున్న అనుభవంతో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. శేషారావు పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరవడం సంతోషంగా ఉందన్నారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి

- వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ విజయానంద్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నైరుతి రుతుపవన కాలంలో సంభవించే తుఫానులు, వరదలు వంటి ఎటువంటి విపత్తులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలు తగిన కార్యాచరణ ప్రణాళికలతో సర్వసన్నద్ధమై ఉండాలని ఆయా శాఖల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయా నంద్ ఆదేశించారు. మాన్సూన్ సన్నద్ధతపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వివిధ ప్రభుత్వ శాఖలతో పాటు ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సు, కోస్టు గార్డు, ఎన్డీఆర్ఎఫ్, తదితర కేంద్ర ప్రభుత్వ విభాగాలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైరుతి రుతుపవన కాలం ఇప్పటికే మొదలైనందున రాబోయే రోజుల్లో అధిక వర్షాలు, తుఫానులు కారణంగా ఎదురవ్వబోయే విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు శాఖల వారీ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సర్వసన్నద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా అధిక వర్షాలు పడి ఆ ప్రాంతాల్లోని నదులు, వాగులు, వంకలు పొంగి వరదలు పడే పరిస్థితులను ముందుగానే అంచనా వేయాలని, ఇందుకు సంబంధించి వాసర్ ల్యాబ్స్‌తో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్‌లు ఇస్రోతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సిఎస్ విజయానంద్ చెప్పారు.

తుఫానులు, భారీ వర్షాలు, వరదలు వంటివి సంభవించినపుడు ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించే ప్రయత్నంతో పాటు సకాలంలో సాధారణ పరిస్థితులను నెలకొల్పే విధంగా ఆయా శాఖల వారీ కార్యాచర ప్రణాళికలతో సన్నద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా జలవనరుల శాఖ అన్ని వరదకట్టలను పటిష్టవంతం చేయడం తోపాటు అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవడం, వరదగట్లపై పెట్రోలింగ్ ముమ్మరం చేయడం వంటి ఫ్లడ్ మానిటరింగ్ చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదార్లు, ఇతర ప్రధాన రహదార్లపై చెట్లు విరిగిపడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగితే సకాలంలో ట్రాఫిక్ పునరుద్ధరణకు వీలుగా అవసరమైన జెసిబిలు, క్రేన్లు, పవర్ సాలు వంటివి సమకూర్చుకుని అందుబాటులో ఉంచుకోవాలని ఆర్ అండ్‌బీ శాఖ అధికారులకు సూచించారు. పిఆర్ అండ్ ఆర్డి శాఖ అన్ని రక్షిత మంచినీటి సరఫరా పథకాల్లో స్టాండ్ బై జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవడం తోపాటు పైపులైన్లన్నీ లీకేజిలు లేకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ పరిపాలన శాఖ పట్టణ ప్రాంతాల్లోని డ్రైన్లు, కాలువల్లో పూడిక తీత పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఇంధన శాఖ తగిన సంఖ్యలో స్టాండ్ బై జనరేటర్లు, ట్రీకట్టర్లు, విద్యుత్ స్థంబాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని, నీటి ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే చర్యలు తీసుకోలవాలని చెప్పారు. అలాగే పౌరసరఫరాల శాఖ తగిన మేరకు వివిధ నిత్యావసర సరుకులను ఆయా ఎంఎల్ఎస్ పాయింట్లలో స్టాకులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వరదలు,తుఫానులు వంటి విపత్తులు సంభవించినపుడు బాధితులకు ఇస్తున్న పెంచిన నష్ట పరిహారంపై సంబంధిత జీఓలను అన్ని శాఖలకు సర్కులేట్ చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మికి సీఎస్ సూచించారు. విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై 15 రోజులకు ఒకసారి ఆయా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.

ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సు, కోస్టు గార్డు వంటి కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు.. విపత్తులు సంభవించినపుడు సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎనలేని సేవలు అందిస్తున్నాయని కొనియాడుతూ రాబోవు రోజుల్లో కూడా అదే విధమైన స్ఫూర్తిని, సహకారాన్ని అందించాలని వర్చువల్‌గా పాల్గొన్న ఆయా విభాగాల అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పాల్గొన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు యం.టి.కృష్ణ బాబు, బి.రాజశేఖర్, రెవెన్యూ, పిఆర్ అండ్ ఆర్డి, మున్సిపల్ శాఖల ముఖ్య కార్యదర్శులు జి.జయక్ష్మి, శశిభుషణ్ కుమార్, ఎస్.సురేశ్ కుమార్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సు, ఎన్టీఆర్ఎఫ్, కోస్టు గార్డు అధికారులు వర్చువల్‌గా పాల్గొని వారి వారి శాఖల వారీ సన్నద్ధత ఏర్పాట్లపై సీఎస్ కు వివరించారు.

# రాష్ట్రంలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి



- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ వెల్లడి
- అట్టహాసంగా మసులా బీచ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం
- తీరంలో కోలాహలంగా మొదలైన సంబరాలు
- ఆకట్టుకున్న అమరావతి ఐకానిక్ టవర్, 100 అడుగుల జాతీయపతాకం

మచిలీపట్నం (చైతన్యరథం): ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ వెల్లడించారు. మసూలా బీచ్ ఫెస్టివల్ ద్వారా అందుకు తొలి అడుగు వేశామని తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి తీరంలో 'మసులా బీచ్ ఫెస్ట్-2025' గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది.

బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, శాసనసభ్యులు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, అధికారులు పాల్గొన్నారు. తొలుత బీచ్ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతి ఐకానిక్ టవర్ ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జ్యోతిప్రజ్వలనతో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. బీచ్ ఫెస్టివల్ కు పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలిరావటంతో మంగినపూడి తీరం జన సందోహంతో కిక్కిరిసింది. ఈ ఉత్సవాలను నాలుగు రోజులపాటు నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

### దక్షిణాదిలోనే పెద్దది: మంత్రి రవీంద్ర

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. దక్షిణ భారత దేశంలోనే ఇది అతి పెద్ద ఫెస్ట్ అన్నారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నాం. 2018లో బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించాం.. కానీ గత పాలకులు నాశనం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా వీలు లేకుండా అడ్డుకున్నారు. ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి దీని ద్వారా తొలి అడుగు వేశాం. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా ముందుకుపోతాం. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు చేశాం. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు చేసుకున్నాం. నాలుగు రోజుల పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీ బాల్, కయాకింగ్ సహా అనేక ఏర్పాట్లు చేశాం. దేశంలో అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నాం. స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి. హెూటల్స్, రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. బందరు పోర్టు పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దాం. వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటుందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు ఇచ్చారు.

### అద్భుత పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్: మంత్రి దుర్గేష్

మసులా బీచ్ ఫెస్టివల్ తో బందరు కొత్త రూపు సంతరించుకుందని, త్వరలో ఈ ప్రాంతాన్ని అద్భుత పర్యాటక కేంద్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ కళా, సాంస్కృతిక వైభవం వెలుగొందేలా 'మసులా బీచ్ ఫెస్టివల్ - 2025' కు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారు. అంతేగాక అమరావతి ఐకానిక్ టవర్, అసెంబ్లీ ఆకారంలో తయారు చేసిన ముఖ ద్వారం (గేట్ వే ఆఫ్ అమరావతి) ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. వివిధ సముద్ర జీవుల్ని పోలిన ఆకారాలు, కయాకింగ్, కనోయింగ్ వంటి జలక్రీడలు, పారా గ్లైడింగ్ తదితర గేమ్స్ ఆకట్టుకునే రీతిలో సందర్శకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయించిన మంత్రి కొల్లు రవీంద్రను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కొనియాడారు. మసులా బీచ్ ఫెస్టివల్ మనసు దోచేలా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని బీచ్ ల గురించి మాట్లాడుతున్నారు.. అదే సందర్భంలో మంగినపూడి బీచ్ అభివృద్ధి గురించి మాట్లాడమని మంత్రి కొల్లు రవీంద్ర పలు సందర్భాల్లో తనను నిలదీశారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మసులా బీచ్ ఫెస్టివల్‌కు మంత్రి కొల్లు రవీంద్ర అద్భుత ఏర్పాట్లు చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, పీఎంల సహకారంతో మచిలీపట్నం బీచ్‌ను అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

### రాష్ట్రానికి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులు

ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అఖండ గోదావరి, గండికోట పర్యాటక ప్రాజెక్టులను చేపట్టామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరించి అద్భుతంగా తీర్చిదిద్దనున్నామన్నారు. బాపట్ల సమీపంలోని సూర్యలంక బీచ్ ను రూ.97 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షింగ్ షెకావత్ ను కలిసిన సందర్భంలో రాష్ట్రానికి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులను కేటాయించేందుకు సుముఖంగా ఉన్నారన్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్ లు సిద్ధం చేయమన్నారని తెలిపారు. అందులో ఒకటి మంగినపూడి ప్రాజెక్టు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ అంశంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ సహకారం అందిస్తున్నారన్నారు.

### పెట్టుబడులకు ఆసక్తి

పర్యాటక రంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హెూదా కల్పించడంతో కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలో ప్రఖ్యాత హెూటల్స్, రిసార్ట్స్ రాష్ట్రానికి వచ్చాయని మంత్రి దుర్గేష్ వివరించారు. పారిశ్రామిక రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలన్నీ పర్యాటక రంగానికి ఇస్తామని చెప్పడంతో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, ఢిల్లీలో ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి విశాల సముద్రతీరం, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఇన్వెస్టర్లకు వివరించామన్నారు. తద్వారా 15కు పైగా ప్రసిద్ధ హెూటల్స్ తో అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో పీపీపీ విధానంలో అన్ని పర్యాటక ప్రాంతాల్లో అందమైన హెూటల్స్, రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులను ఇక్కడికి రప్పించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రకే దక్కుతుందన్నారు.

పింగళి వెంకయ్య చేత రూపకల్పన చేయబడిన మువ్వన్నెల జెండాను 100 అడుగుల ఎత్తు ఏర్పాటు చేసిన ఘనత, తద్వారా దేశభక్తిని కల్గించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రదే అన్నారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్ల మిషనరీ మోడల్ ప్రదర్శన ఏర్పాటు అద్భుతం అన్నారు. ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమంలో పాలు పంచుకునే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు.











# ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ

- పర్యావరణ పరిరక్షణకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ పెద్దపీట
- గ్రీన్ ఆంధ్రా కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం
- టీడీపీ సీనియర్ నాయకుల పిలుపు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర కార్యాలయంలో మొక్కలు నాటిన నేతలు



అమరావతి (చైతన్యరథం): పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ప్రజా సంక్షేమంతో పాటు.. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఏపీని స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా, గ్రీన్ ఆంధ్రాగా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. దీనికోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మొక్కలే జీవకోటికి ప్రాణాధారమన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ సంరక్షణకు పాటుబడాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి.. అందరికి మంచినీరు పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమన్నారు. ప్రకృతి పరిరక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, పొలిట్‌బ్యూరో సభ్యుడు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు రమణ, కార్పొరేషన్ చైర్మన్‌లు సీఆర్ రాజన్, కుడిపూడి సత్తిబాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, వల్లూరి కిరణ్, తదితర నేతలు పాల్గొన్నారు.

# 30 శాతం గ్రీనరీతో అమరావతి నిర్మాణం

**- వన మహోత్సవంలో మంత్రి అచ్చెన్నాయుడు**



గుంటూరు (చైతన్యరథం): రాజధాని అమరావతిని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో గురువారం జరిగిన వన మహొూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, ఎండీ నజీర్‌తో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు పాల్గున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడైనా నిర్మాణాలకు 10 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉంటుంది, కానీ అమరావతిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు తగ్గించేలా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగపూర్, జపాన్ వంటి దేశాలతో సంప్రదించి అక్కడి మాదిరిగా మంచి ప్లాంటేషన్ ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.అదే విధానంలో అమరావతిలో కూడా రకరకాల మొక్కలను శాస్త్రీయ విధానంలో నాటేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత

- ఒక్కొక్కటిగా అన్నీ పరిష్కరిస్తాం
- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ (చైతన్యరథం): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. గురువారం విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏరోజు జీతమొస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను కూటమి ప్రభుత్వంలో ఒకటో తేదీనే జీతాలు అందించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఉద్యోగుల సమస్యపై స్పష్టమైన కార్యాచరణ ఏర్పాటు చేసి అమలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ప్రభుత్వంతో చర్చించి ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. పరిపాలనలో ఉద్యోగుల పాత్ర కీలకం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించిన ఉద్యోగ సంఘ నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఉద్యోగుల సమస్యలు ప్రస్తావించాలంటే అరెస్ట్‌ల భయం ఉండేదని గుర్తుచేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూటికి నూరు శాతం సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో గానీ, విశ్రాంత జడ్జితో గానీ కమిటీ వేసి సమస్యలపై అవగాహన తీసుకురావాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లేవనెత్తిన డిమాండ్‌తో ఏకీభవిస్తున్నానన్నారు. ఉద్యోగులు, ప్రభుత్వం పరస్పర సహకారంతో పని చేసి పాలనను మరింత ప్రజామోదంగా తీర్చిదిద్దుదామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు మేలు చేయాలన్న తపనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సమస్యలపై సమన్వయం కోసం ఎన్టీఆర్ హయాంలో ట్రిబ్యునల్ ఉండేదని, గత ప్రభుత్వం దీన్ని రద్దు చేసిందన్నారు. ట్రిబ్యునల్ ఏర్పాటు అంశంపై సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర మరవలేనిదని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ నాయకత్వాన్ని అభినందిస్తున్నా నన్నారు. ఉద్యోగుల సమస్యలపై సంఘ ప్రతినిధులు డిప్యూటీ సీఎంతో చర్చించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమం అనంతరం ఉద్యోగ సంఘాలు మంత్రి కందుల దుర్గేష్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, అసోసియేషన్ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

**- మంత్రి మండిపల్లి దిగ్భాంతి**

అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా మోట్లపల్లిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందటం పట్ల జిల్లా ఇంచార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో చెరువులో ఈతకు వెళ్లిన విద్యార్థుల మృతి ఎంతో దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలను సంతాపం తెలియజేశారు. మృతి చెందిన వారు ఒకే కుటుంబానికి చెందినవారన్న విషయం కలచివేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక అధికారులతో మంత్రి టెలిఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవులు కావడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈతకు వెళ్లగా ఈ విషాదం చోటు చేసుకుంది. నీట మునిగిన వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న మరికొందరు విద్యార్థులు యత్నించారు. అప్పటికే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. ఆసుపత్రికి తరలిస్తుండగా మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మృతులను మోట్లపల్లి గ్రామానికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు.

## ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ముఖ్యనగరాల్లో

# ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- ఈ నెల 6 నుంచి 11 వరకు వివిధ నగరాల్లో కార్యక్రమాలు
- పాల్గొంటున్న టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ, సోమిరెడ్డి, బోడే ప్రసాద్, తదితరులు



న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలోని ముఖ్య నగరాలలో జరిగే 75 సంవత్సరాల ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, సీబీఎన్ 75వ జన్మదిన వేడుకల సంయుక్త కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, ప్రత్యేక అతిథి ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ పయనమై వెళ్లారు. ఎన్నారై టీడీపీ, తెలుగు సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో మొదటిది జూన్ 6న న్యూజిలాండ్ రాజధాని అక్‌లాండ్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ వైస్ చైర్మన్ అశ్విన్ అట్లూరి కూడా పాల్గొంటున్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు జూమ్ ద్వారా పాల్గొంటారు.

జూన్ 7న ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌లో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథి టీడీ జనార్ధన్‌తోపాటు నందమూరి రామకృష్ణ, అశ్విన్ అట్లూరి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, బోడే ప్రసాద్, పాల్గొంటున్నారు. జూమ్ ద్వారా రఘురామ కృష్ణరాజు తమ సందేశాన్ని వినిపిస్తారు.

జూన్ 8న అడిలైడ్ నగరంలో జరిగే 75 సంవత్సరాల ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, సీబీఎన్ 75వ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ, బోడే ప్రసాద్, సినీ నటుడు నారా రోహిత్, అశ్విన్ అట్లూరి, టీటీడీపీ సీనియర్ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొంటారు. జూన్ 9న సిడ్నీ నగరంలో జరిగే కార్యక్రమంలో టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, బోడే ప్రసాద్, అశ్విన్ అట్లూరితోపాటు నారా రోహిత్, నర్సిరెడ్డి పాల్గొంటారు.

జూన్ 11న బ్రిస్బేన్ నగరంలో జరిగే మినీమహానాడు,ఎన్టీఆర్ సినీవజ్రోత్సవ కార్యక్రమాల్లో టీడీ జనార్ధన్, నందమూరి రామకృష్ణ, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, బోడె ప్రసాద్, నారా రోహిత్, అశ్విన్ అట్లూరి, నన్నూరి నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న తెలుగు సంఘాల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# చెట్లతోనే మన జీవితం

- వచ్చే ఏడాదికి అయిదు కోట్ల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం
- నల్లమల కోసం మూడు దశాబ్దాలుగా పని చేస్తున్న అంకారావు జీవితం స్ఫూర్తిదాయకం
- అడవుల పెంపకమే కాదు... కార్చిచ్చుల నివారణకు సదస్సులు
- పర్యావరణంపై అవగాహన కలిగిన గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు
- మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- వన మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): పర్యావరణంతోనే మనిషి జీవితం ముడిపడి ఉందని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి  చంద్రబాబుతోపాటు పవన్ కళ్యాణ్ గారు హాజరై మొక్కలను నాటి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. మా చిన్ననాటి కాలంలో మిత్రులకు ఇంటి చిరునామా చెప్పేటపుడు గుర్తులుగా చెట్ల పేర్లు చెప్పేవాళ్లం. మా ఇంటి ముందు ఫలానా చెట్టు ఉంటుందనో, వారి ఇంటి ముందు గోరింటాకు చెట్టు అంటూ ఆనవాళ్లు చెప్పేవాళ్లం. మనిషికి ఆనవాళ్లు చెట్లు, వృక్షాలే. వాటితో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందన్నారు. నా వ్యక్తిగత జీవితంలో ఇప్పటి వరకు పర్యావరణాన్ని పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు చేశానని, ఇక మీదట దాన్ని సమాజం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటుతాం.. వచ్చే ఏడాదికల్లా అయిదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. చెట్టు మనకు ఆధారం. చెట్లు లేని భూమిని ఊహించలేము. నల్లమల అటవీ పరిరక్షణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా పని చేస్తున్న  కొమ్మిర అంకారావు లాంటి వ్యక్తి జీవితం భావితరాలకు స్ఫూర్తివంతం. అంకారావు గురించి తెలుసుకున్న కొద్దీ మరింత ఆసక్తి కలుగుతోంది. పర్యావరణం, మొక్కల పెంపకం, అడవుల్ని సంరక్షించుకోవడం అనేది మనిషి ప్రాథమిక బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

నేను వ్యక్తిగతంగా పర్యావరణం గురించి చాలా పనులు చేశాను. ఇక వచ్చే ఏడాది ఇదే సమయానికి అయిదు కోట్ల మొక్కల పెంపకం అనేది లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తాను. ఆ అనుభవాలను వచ్చే ఏడాది మీ అందరి ముందు పంచుకుంటాను. కార్చిచ్చులు ఆపేందుకు గొర్రెల కాపర్లకు తగిన అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. వాటిని నివారించేలా ప్రణాళికతో ముందుకు వెళతామని పవన్ చెప్పారు.

**50% పచ్చదనం లక్ష్యం నిర్దేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

రాష్ట్రంలో పచ్చదనం మీద మేమంతా రకరకాల లెక్కలు చెబుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం కచ్చితంగా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపొందాలని బలంగా చెప్పారు. అందుకోసం మాకు లక్ష్యాలను నిర్దేశించారు. ప్రకృతి పరిరక్షణ మీద, పర్యావరణం మీద అవగాహన కలిగిన గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు. దీనికి అనుగుణంగా మేం కూడా నగర వనాలు, అడవుల సంరక్షణ, కార్చిచ్చుల నిరోధం, మొక్కల పెంపకం మీద ఓ ప్రణాళికను నిర్దేశించుకొని ముందుకు వెళతాం. చంద్రబాబు హయాంలో నీరు – చెట్టు వంటి పనులు విజయవంతంగా జరిగాయి. ఆయన విజన్‌లో పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది. చంద్రబాబు మార్గదర్శకంలో అద్భుతమైన పచ్చటి ప్రగతిని సాధించి, తగిన విధంగా బాధ్యతను నిర్వర్తిసామని పవన్ తెలిపారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య, అమరావతి డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ లక్ష్మీ పార్థసారధి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహానాడుకు వెళ్తున్న వ్యక్తిని హతమార్చిన వైసీపీ దుండగులు







- న్యాయం చేయాలంటూ మృతుడి భార్య ఫిర్యాదు
- రామాలయాన్ని ధ్వంసం చేసిన వైసీపీ నేత అనుచరులు
- చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థుల వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన మంత్రి డోలా, కార్పొరేషన్ ఛైర్మన్‌లు సీఆర్ రాజన్, కుడిపూడి సత్తిబాబు

అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులతో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం కిటకిటలాడింది. గురువారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజల నుండి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సీఆర్ రాజన్,  శెట్టి బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

మహానాడుకు వెళ్తున్న తన భర్తను వైసీపీకి చెందిన వ్యక్తులు అత్యంత దారుణంగా హతమార్చారని కడప జిల్లా వీరపునాయునిపల్లెకు చెందిన ఏ. కమలమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి ఫిర్యాదు చేశారు. ఈ దారుణ ఘటపై పోలీసులు పూర్తిగా విచారించకుండా.. అసలు ముద్దాయిలకు శిక్ష పడకుండా కాపాడుతున్నారన్నారు. తన భర్తను చంపిన వారితో పాటు చంపించిన వారిని కూడా శిక్షించేలా పోలీసులు చర్యలు తీసుకునేలా చూడాలని అభ్యర్థించారు.

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన నూలు వరలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ..  తమ కుమారుడికి ఆయుస్మాన్ భారత్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి బొడ్డుపల్లి సింహాచలం అనే వ్యక్తి తమ వద్ద రూ. 12 లక్షలు తీసుకొని మోసం చేశాడని, అతనిపై చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇప్పించాలని వేడుకున్నారు.

రామాలయాన్ని ధ్వంసం చేసి 20 రోజులు అవుతున్నా.. వైసీపీకి చెందిన ముదునూరి మురళీకృష్ణ అనుచరులపై పోలీసులు ఎటువంటి చర్యలను తీసుకోవడంలేదని, ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్న ప్రత్తిపాడు పోలీసులపై చర్యలు తీసుకొని దోషులకు శిక్షపడేలా చూడాలని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరానికి చెందిన సాంబమూర్తి, గ్రామస్తులు అభ్యర్థించారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలానికి చెందిన ఎస్. రామ్మోహన్ రావు విజ్ఞప్తి చేస్తూ.. గొల్లపూడి పంపింగ్ స్కీమ్ కాలువ కట్టను ఆక్రమించుకున్న కొందరు.. తమ స్థలంలోకి వెళ్లకుండా తమపైకి గొడవకు వస్తున్నారని ఫిర్యాదు చేశారు. కట్ట ఆక్రమించుకోవడమే కాకుండా ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్నారని.. అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన మల్లవరపు రామమూర్తి విజ్ఞప్తి చేస్తూ..  తమ ఇంటి స్థలాన్ని ఆక్రమణదారులు కబ్జా చేశారని.. దీనిపై ఆరు నెలల నుండి అధికారులకు అర్జీలు ఇస్తున్నా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిత్తూరు జిల్లా ఐరాల మండలం పోలకల గ్రామానికి చెందిన బత్తుల సురేంద్ర నాయుడు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం శిథిలావస్థలో ఉండి పెచ్చులూడి పడుతోందని, ఎప్పుడు ఏం జరుగుతుందోనని.. సిబ్బందితో పాటు రోగులు బయపడుతున్నారని.. దయచేసి వెంటనే కొత్త భవనాన్ని నిర్మించాలని కోరారు.

పోలీసులమని చెప్పి కొందరు వ్యక్తులు గతంలో తన భర్త లక్ష్మీనారాయణ, తన కుమారుడు రాజ్‌కుమార్‌ను తీసుకెళ్లి దాడి చేసి వారి వద్ద ఉన్న ఫోన్లు, బంగారు ఉంగరాలు దోచుకెళ్లారని  కడప జిల్లా వేంపల్లి మండలం శ్రీరామ్ నగర్‌కు చెందిన ముత్తారావుగళ్ల సుశీల ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే  పోలీసులు తమ కేసు తీసుకోకపోవడమే కాకుండా.. తమను కులం పేరుతో దూషించారని.. ఈ అవమానంతో తన భర్త ఆత్మహత్యాయత్నం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన పోలీసులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

బాపట్ల జిల్లా వేమూరు మండలం జంపని గ్రామానికి చెందిన కోగంటి సురేష్ బాబు విజ్ఞప్తి చేస్తూ..  గ్రామంలోని కామన్ సైట్(బందెల దొడ్డి)ను కొందరు ఆక్రమించుకొని అక్రమంగా అమ్ముకున్నారని.. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన గుండపనేని చిన్నపోలయ్య, గుండపనేని వెంకట్రామయ్యలు జ్ఞప్తి చేస్తూ.. గతంలో తమకు ఇళ్లుమంజూరు అయ్యాయని కాని పేరు తప్పు వలన ఇంటి బిల్లు పడలేదని, దయ చేసి ఆగిపోయిన బిల్లును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రైతుల సంక్షేమం కూటమితోనే సాధ్యం

## వరి విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, (చైతన్యరథం): రాజాం మండలం పొగిరి సచివాలయం వద్ద రైతులకు రాయితీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ పాల్గొని విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో రైతులను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్యం బకాయిలు నేడు కూటమి ప్రభుత్వం తీర్చి రైతుల



సంక్షేమం కోసం అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో ధాన్యం అమ్ముకున్నా చేతికి డబ్బు ఇవ్వలేదన్నారు. ఏడాది కాలంలోనే సంక్షేమం అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం లో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు నీరందిస్తామన్నారు. అనంతరం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, సుమల వెంకట మన్మధరావు, జడ్డు విష్ణు,గురవాన నారాయణ రావు,దుప్పల పూడి శ్రీను,వంగా వెంకటరావు, జగన్ మోహన్, జడ్డు మోహన్, ఎన్ స్వామి నాయుడు, డి మురళీ మాడుగుల జయరాం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏటా కోటి మొక్కలు నాటాలి

## మంత్రి సవిత పిలుపు

పెనుకొండ, (చైతన్యరథం): అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో మొక్కలు నాటి ప్రజానీకంతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అడవులను కాపాడుకోవడం, జలవనరులను సంరక్షించుకోవడం మన కర్తవ్యమన్నారు. ప్రతి సంవత్సరం ఒక కోటి మొక్కలు నాటాలన్నారు. 2047కు రాష్ట్రంలో పచ్చదనం పరిశభ్రత ఉండాలన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందని గతంలో జగన్మోహన్ రెడ్డి విమానంలో వెళ్తే కింద చెట్లు నరికేసేవారని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు మున్సిపల్ కమిషనర్ సతీష్, ఫారెస్ట్ అధికారులు ఎంపీడీవో ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహితరాష్ట్ర సాధనే ప్రభుత్వ లక్ష్యం

## కోటి మొక్కలు నాటాలని మఖ్యమంత్రి సంకల్పం, అంగన్వాడీ సెంటర్లకు పూర్వ వైభవం తీసుకువస్తాం, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ, (చైతన్యరథం): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ విజయవాడలో అంగన్వాడీ టీచర్లతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, విజయవాడ పార్లిమెంట్ సభ్యుడుకేశినేని శివనాథ్ స్థానిక శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ ఈఈ ఎస్ఎల్ సీఈఓ శాల్ కపూర్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, సూర్యకుమారి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి గుమ్మిడి సంద్యారాణి మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒక కోటి మొక్కలను నాటాలనే సంకల్పంలో భాగంగా తాను ఈ కార్యక్రమంలో పాల్గొనన్నారు. అంతేకాకుండా పర్యావరణం పై అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రపదేశ్ ను తయారుచేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం అన్నారు. ఇందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని విధంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 55607 అంగన్వాడి సెంటర్లకు గాను మొదటి దశగా 11400 అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ స్టవ్‌లు కాలుష్య రహితమే కాకుండా పిల్లలకు వీటి వలన ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా సురక్షితమైన పద్ధతిలో తయారుచేసినట్లు తెలిపారు. చిన్నారులని భావి భారత పౌరలుగా తయారుచేసే తల్లి స్థానంలో ఉండి సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు కృత్ఞతలు తెలియచేసారు. అంగన్వాడి టీచర్లకు యాప్‌ల భారాన్ని తగ్గించడమే కాకుండా వారి జీతభత్యాల పెంపు, గ్రాడ్యూటీ విషయాల పైన కూడా కూటమి ప్రభుత్వం తప్పకుండ న్యాయం చేస్తుందన్నారు. గత పాలనలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, వారికి సరిగా జీతబత్యాలు కూడా చెల్లించలేదని, వారి సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు చేసిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు. కాని కూటమి ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తుందని అందులో భాగంగానే స్వంత భవనాలు గల అంగన్వాడి సెంటర్లకు లక్ష రూపాయలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు, అద్దె భవనాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు ఆర్వో ప్లాంట్, టాయిలెట్ల నిర్మాణానికి సరిపడా మొత్తాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడీ సెంటర్లుగా మార్చనున్నట్లు, ఒక్కో సెంటర్లో ప్రస్తుతమున్న టీచర్‌తో పాటు అదనంగా ఆయా టీచర్‌ని నియమించబోతునట్లు తెలిపారు. త్వరలో అమ్మకు వందనం అమలు చేయనున్నామని ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా ప్రవేశ పెడుతున్నామని, ఈ విషయాలను అంగన్వాడి టీచర్లు తమ పరిధిలో అందరికీ తెలియచేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత తోటే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంతటి సురక్షితం అయినప్పటికీ ఇండక్షన్ స్టవ్‌ల నుండి పిల్లల్ని దూరంగా ఉంచాలని, తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పిల్లల్ని అంగన్వాడీ సెంటర్లకు పంపుతున్నారని వారి సంరక్షణ భాద్యత మనదే అని, గర్భిణులకు సమయానుసారంగా పౌష్టికాహారాన్నిఅందచేయాలని, హెల్త్ డిపార్టుమెంటు వర్కర్స్ సమన్వయంతో పిల్లలకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్‌లలో ఎలాంటి జాప్యం వహించకుండా సమయానికి ఇవ్వాలని సూచించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, చిన్నారులకు అంగన్వాడి టీచర్లు అందించే సేవలు వారి భవిష్యత్తు కోసం ఇచ్చే శిక్షణ చాల గొప్పదన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న మొత్తం 1457 అంగన్వాడీ సెంటర్లలో 553 శాశ్వత భవనాలలో 226 సెంటర్లకు కాంపౌండ్ వాల్ అదనంగా 60 అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు కేంద్రాన్ని అనుమతి కోరారని తెలిపారు. అంతే కాకుండా అంగన్వాడి టీచర్లకు ఎలాంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారాన్ని తప్పకుండ అందచేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ 2 నుండి 4 సంవత్సరాల పిల్లల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దే భాద్యత అంగన్వాడీ టీచర్లదేనన్నారు.



విశాల్ కపూర్ మాట్లాడుతూ ఇంధన సామర్థ్య రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మరోసారి ప్రథమ స్థానంలో ఉందని, ఇంధన సామర్థ్య వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్తు చార్జీలను నియంత్రించవచ్చని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ప్రణాళికలే కారణమని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, సూర్యకుమారి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ అందజేయడం అంగన్వాడీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. దీనిని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా 25మంది గర్భవతులకు మంత్రిగుమ్మిడి సంద్యారాణి, సభ్యులు కేశినేని శివనాథ్‌తో కలిసి సాముహిక సీమంతాన్ని నిర్వహించి ఆశీర్వాదాలు అందచేసారు. అంగన్వాడీ టీచర్లకు పది మందికి ఇండక్షన్ స్టవ్‌తో పాటు నాలుగు రకాల కంటైనర్లను అందించారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి పలువురు అతిధులకు అధికారులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను బహూకరించారు. ఈ కార్యక్రమానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు అంగన్వాడి టీచర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయాల దిట్ట, అకమాల పుట్ట వైసీపీ

## టీడీపీ భీమిలి ఇంచార్జ్ గంటా రవితేజ

భీమిలి, (చైతన్యరథం): అయిదేళ్ల పాటు అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతుల్ని చేసిన వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ గంటా రవితేజ అన్నారు. వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ నాయకులు ర్యాలీ చేసిన ప్రాంతాన్ని తెలుగు మహిళలు, నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం పసుపు నీళ్లతో శుద్ధి



వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన తెలుగు మహిళలు

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్య నిషేధం, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ వంటి అనేక హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏడాది క్రితం ఏకపక్ష ఫలితాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుకుని ముందుకు వెళ్తుందని చెప్పారు. ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలిచిన తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీ, మత్స్యకార భరోసా, పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక హామీలను అమలు చేశామని వివరించారు. ఈనెలలో తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. వైసీపీ వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించిన భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి పసుపు నీళ్లతో ఆయా ప్రాంతాలను శుద్ధి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, బి.ఆర్.బి. నాయుడు, పాసి త్రినాధ్, లొడగల జానకిరామ్, గాడు సన్యాసినాయుడు, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

**ప్రయోజనాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి, 21న విశాఖలో ఐదు లక్షల మందితో యోగా, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**

**తణుకులో వేలాది మందితో యోగాంధ్ర- 2025**



తణుకు, (చైతన్యరథం): యోగాను నిత్యజీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన యోగాసనాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 14 వేల గ్రామాల్లో యోగాను ప్రజలకు అలవాటు చేసి రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. యోగాను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయంగా గుర్తించిన అనంతరం 2015లో అప్పటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు ఐదు లక్షల మందితో యోగా నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు చేసే విధంగా ప్రణాళికలు చేసినట్లు చెప్పారు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను నిత్యజీవితంలో భాగస్వామిని చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి నెల రోజులుగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరిని యోగాను భాగస్వామ్యం చేసేలా ప్రచారం చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు యోగాంధ్ర- 2025 వెబ్ టు ద్వారా రెండు కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని గుర్తు చేశారు. యోగాను ప్రతి ఒక్కరిలో అంతర్భాగం చేసే విధంగా కృషి చేస్తుందని చెప్పారు. ప్రతిరోజు కేవలం 45 నిమిషాలు యోగ చేయడం ద్వారా ఆ రోజంతా ఉత్తేజంగా ఉండగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అడ్డతీగల మండల సమస్యపై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తా

**బాధితులకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాభాస్కర్ హామీ**

అడ్డతీగల, (చైత్యన్యరథం): రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వం నుండి అక్రమ కట్టడాలకు నోటీసులు తీసుకున్న అడ్డతీగల మండల వాసులు ఎమ్మెల్యే మిరియాల శిరీషని కలిసి వినతి పత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే ు స్పందించి ఇప్పటికే ఈ విషయం పై మంత్రిని కలిసామని అధైర్య పడవద్దని మీకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

# మడకశిర ఎమ్మెల్యేనా మజాకా

**పల్లె నిద్రలోనే శ్మశానం సమస్యకు పరిష్కారం**

మడకశిర, (చైతన్యరథం): పల్లె ప్రజల ప్రగతి కోసం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మడకశిర మండలంలోని మెలవాయి గ్రామంలో బుధవారం పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులందరితో ఎమ్మెల్యే మమేకమయ్యారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో గ్రామంలోని దళితులు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి శ్మశానవాటిక సమస్యను తీసుకొచ్చారు. దశాబ్ధాల తరబడి తమకు సరైన శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని, గతంలో పనిచేసిన ఏ ఎమ్మెల్యే తమ సమస్యను పరిష్కరించలేదని వాపోయారు. తమ కులంలో ఎవరైనా చనిపోతే వారిని ఖననం చేసే పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉండేదని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చాలీచాలని స్థలంలో మనిషిని ఖననం చేసేందుకు గొయ్యి తీస్తే దానిలో పూర్వం పూడ్చిపెట్టిన మృతదేహం తాలూకు కళేబరం బయటకు వచ్చేదని, అయినా తప్పని పరిస్థితిలో పాత శవాన్ని బయట పడేసి, మరో మృతదేహాన్ని ఖననం చేయాల్సిన దుర్భరమైన పరిస్థితిని తాము ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. దళితులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యపై ఎమ్మెల్యే



ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి చలించిపోయారు. మెలవాయి గ్రామస్తుల శ్మశానవాటిక సమస్యపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను సంప్రదించి, ఆ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలకు వెంటనే పూనుకున్నారు. శ్మశానవాటిక ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాటికి అధికార యంత్రాంగం కదిలి, మెలవాయి గ్రామస్తుల సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. మెలవాయి గ్రామ దళితులకు అనువైన శ్మశానవాటికకు స్థలాన్ని గుర్తించి, దానిని మెలవాయి గ్రామ దళితులకు శ్మశానవాటిక కింద ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకెళ్లిన సమస్య కేవలం 24గంటల్లోపే పరిష్కారం కావడం పట్ల మెలవాయి గ్రామ దళితులు, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు గారికి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారికి, స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి ప్రసన్నకు లేదు

**విరుచుకుపడిన కోవూరు టీడీపీ నేతలు , గ్రావెల్, మద్యం, ఇసుక కుంభకోణాలు చేసిన నువ్వా మాట్లాడేది, బ్రోకర్లంతా నీ చుట్టూనే ఉన్నారు, మా దగ్గర పని చేసే నాయకులున్నారు, వేమిరెడ్డి దంపతులతోనే కోవూరు అభివృద్ధి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసింది, హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోంది**

కోవూరు, (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పుడు మాటలాడుతున్నారని కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రసన్నకుమార్‌పై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బ్రోకర్లంతా ఆయన చుట్టూనే ఉన్నారని, పనిచేసే నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి దంపతుల వెంట నడుస్తున్నారని వివరించారు. గురువారంకోవూరులోని కల్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోవూరు మండలపార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొడవలూరు మండలపార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఎస్సీ సెల్ నాయకుడు దారా విజయ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిఎల్ రావు, చెంచు కిషోర్, ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరుపేట సీనియర్ నాయకులు వీరేంద్ర, జనసేన నాయకులు అశోక్ కుమార్ వంటివారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. 2019లో ఎన్నికలు చేయడానికి కూడా డబ్బు లేక అప్పుల పాలైన ప్రసన్నకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహాయ సహకారాలు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. అలాంటిది వేమిరెడ్డి దంపతులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. అప్పుల పాలైన ప్రసన్నకుమార్ రెడ్డి ప్రస్తుతం 50 కోట్లతో భవనం నిర్మిస్తున్నాడని, ఎన్ని అక్రమాలు చేస్తే ఇంత భవనం నిర్మిస్తున్నాడో సమాధానం చెప్పాలన్నారు. ప్రసన్న భాష, యాస పద్ధతి మార్చుకోవాలని హితబోధ చేశారు. ప్రజలకు సేవ చేయడానికి వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలకు సేవ చేస్తూనే ముందుకు సాగుతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమకు క్రమశిక్షణ నేర్పారని, అందుకే తాము సైలెంట్‌గా ఉంటున్నామన్నారు. ప్రసన్న లాంటి బ్రోకర్ రాజకీయాలు తమకు చేతకావని చెప్పారు. పార్టీ ఇంచార్జిలు గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్న సంగతి గమనించాలని, కూటమి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, నాయకులను కాపాడుకోలేని దుస్థితిలో వైసీపీ ఉందని ఘాటుగా విమర్శించారు. గతంలో చైర్మన్ పదవులను అమ్ముకున్న చరిత్ర ప్రసన్నకుమార్ రెడ్డిదని ధ్వజమెత్తారు. ఈవీఎంలు అంటున్న ప్రసన్నకుమార్.. 2009, 2012, 2019 లో ఎలా గెలిచారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పారు. వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే.. తాము కూడా సరైన రీతిలో ఎదురుదాడికి దిగుతామన్నారు. 2019లో ఇచ్చిన ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే ఉందని, అందుకే 2024లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. వెన్నుపోటు పొడిచిన వాళ్లే వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. వేమిరెడ్డి దంపతుల మీద అవాకులు, చెవాకులు పేలితే సరైన జవాబు ఇస్తామన్నారు. కోవూరులో పాత, కొత్త నాయకులు కలిసి పనిచేస్తున్నారని, వారందరికీ వేమిరెడ్డి దంపతులు అండగా ఉన్నారన్నారు. వైసీపీకి ప్రజలు రెడ్ లైట్ వేశారు కాబట్టే ఇంట్లో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. నమ్మి ప్రోత్సహించిన చంద్రబాబు నాయుడుకి వెన్నుపోటు పొడిచిన చరిత్ర ప్రసన్నకుమార్‌రెడ్డిదేనని గుర్తు చేశారు. వైసిపి అంటే బందిపోటు పార్టీ అని, గత ఐదేళ్లు బందిపోట్ల పాలన చేసిన పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్లను 3000 నుంచి 4 వేలకు, 6000 కు పెంచి అందిస్తోందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఒక్క వ్యక్తికి కూడా పింఛను తొలగించిన చరిత్ర లేదన్నారు. వేమిరెడ్డి దంపతులు.. దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ దగ్గర నుంచి విపిఆర్ వాటర్ ప్లాంట్లు, రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారన్నారు. సొంత చెల్లికి, తల్లికి, నాయకులకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉందని చెప్పారు. గ్రామాల్లో ప్రసన్నకుమార్ రెడ్డి అక్రమ కలెక్షన్లు తట్టుకోలేక వైసీపీ కార్యకర్తలు పార్టీ మారుతున్నారని చెప్పారు. పెన్నా కరకట్ట మొత్తాన్ని దోచుకుతిన్న ప్రసన్న కుమార్ రెడ్డి నీచపు బతుకు నెల్లూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి కాలి గోటికి కూడా సరిపోని ప్రసన్న కుమార్ రెడ్డి.. ఆయన్ను విమర్శించడం సరికాదని చెప్పారు. మరొకసారి వేమిరెడ్డి దంపతులను గాని, కూటమి ప్రభుత్వాన్ని గాని విమర్శిస్తే.. తాము కూడా ప్రసన్న చిట్టా విప్పుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీరెడ్డి, బుచ్చి టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్‌రెడ్డి, విడవలూరు మండలాధ్యక్షులు ఏటూరి శ్రీహరిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అట్టహాసంగా కేడీసీసీబీ చైర్మన్‌గా నెట్టెం బాధ్యతల స్వీకరణ

## బాధ్యతల స్వీకరణ అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఆత్మీయ సభలో పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు




విజయవాడలోని కెడిసీసీ బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో ఉదయం 8.49 నిమిషాలకు కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కొలుసు పార్ధసారథి, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ అకోశ్‌బాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం అభినందించి శభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో మొక్కల్ని నాటారు. తదుపరి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఆత్మీయ సభకు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారయణరావు మాట్లాడుతూ నెట్టెం శ్రీరఘురాం మనసున్న మనిషని, అటువంటి వ్యక్తికి ఒక సముచిత స్థానం చంద్రబాబు కల్పించారన్నారు. ప్రతిష్ఠాకరమైన రాష్ట్రంలోనే మొట్టమొదటి శ్రేణికి చెందిన 13వేల కోట్ల టర్నోవర్ కలిగిన కేడీసీసీబీ చైర్మన్‌గా నిలబెట్టారన్నారు. ఆయన నాయకత్వంలో బ్యాంక్ మరింత వృద్ధిలోకి వస్తుందని ఆకాంక్షించారు. రఘురాం ఓర్పుకు, హుందాతనానికి మారుపేరన్నారు. తనకు చాలాకాలంగా ఆయన పరిచయం, ఎక్కడా కూడా బ్యాలెన్స్ తప్పడం తాను చూడలేదన్నారు. ఆయన మూడు సార్లు శాసనసభ్యుడిగా, మంత్రిగా పని చేశారని వివరించారు. ఆ తర్వాత ఆయనంతట ఆయనే జగ్గయ్యపేట నియోజకవర్గంలో తాతయ్యను నిలబెడితే బావుంటుందని చెప్పి రాజకీయాల్లో ఒక అడుగు తగ్గి తనంతట తాను నిర్ణయం తీసుకున్నారన్నారు. ఏ ఒత్తిడి లేదన్నారు. ఇద్దరి బలం కలిస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తామని చెప్పి తాతయ్యను రాజకీయంగా ప్రమోట్ చేసిన రఘురాంను సభకు హాజరైన శ్రేణుల హర్షాధ్వానాల మధ్య అభినందించారు. కీలక సమయంలో 2019లో మనకి ఓటమి వచ్చినప్పుడు జిల్లాలు విడిపోయినప్పుడు ఎన్టీఆర్ జిల్లా రఘురాం, కృష్ణా జిల్లాకు తనను అధ్యక్షులుగా నియమించినప్పుడు వివాదాలను పరిష్కరిస్తూ, సామరస్యంతో పార్టీని ఒకతాటిపైకి తీసుకొచ్చి మొన్న జరిగిన ఎన్నికల్లో నూరుకు నూరుశాతం విజయం సాధించిన అదృష్టం తమదన్నారు. దానికి గాను ఇటువంటి అవకాశమిచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొన్న ఎన్నికల్లో కూటమి వల్ల ఎంపీగా పోటీచేసే అవకాశం రాలేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పార్టీ గుర్తించారన్నారు. తనకు ఆర్టీసీ చైర్మన్‌గా అవకాశమిచ్చి సముచిత స్థానం కల్పించించారన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నెట్టెం శ్రీరఘురాంను నియమించినందుకు చంద్రబాబు, లోకేష్‌కి, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం వరకు ఈ జిల్లాకే ఆప్కాబ్ చైర్మన్ పదవి ఉండేదన్నారు. కేడీసీసీ బ్యాంక్ టర్నోవర్ ఎంతుందో ఆప్కాబ్ దానికి మూడింతలకు మించి ఎప్పుడూ లేని పరిస్థితి అన్నారు. తాను వైసీపీలో రెండేళ్లు పనిచేసినందుకు సిగ్గుపడుతున్నానన్నారు. అయితే ఒక సంవత్సరం రైతులకు సేవ చేసే




అవకాశం దక్కినందుకు సంతోషించానన్నారు. తాను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఉన్న 12 నెలల కాలంలో దేశంలోనే నెంబర్ వన్ బ్యాంక్‌గా అభివృద్ధి సాధించానన్నారు. 200 కోట్ల టర్నోవర్ బ్యాంక్‌ని, రైతు నేస్తం పథకం పెట్టి దాదాపు 1200 కోట్లకు చేర్చానన్నారు. జాతీయ బ్యాంకులతో పోటీపడి కోవిడ్ సమయంలో మాత్రమే తాను సంవత్సరం చైర్మన్‌గా ఉన్నానన్నారు. ఆ రోజున అంత గొప్పగా పనిచేయడానికి కారణం కేడీసీసీ బ్యాంక్ ఆస్థి, గొప్పగా పనిచేసే ఉద్యోగులేనని కొనియాడారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశ సహకార రంగ చరిత్రలో కృష్ణాజిల్లా సహకార బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో సహకార ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేస్తున్న తరుణంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య కేడీసీసీ బ్యాంక్‌ను స్థాపించారన్నారు. రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిన బ్యాంక్ కేడీసీసీ బ్యాంక్, అన్ని బ్యాంక్‌ల దీనికి జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన స్థానముందన్నారు. అలాంటి బ్యాంక్‌కు నెట్టెం శ్రీరఘురాం చైర్మన్‌గా అవ్వటం నిజంగా ఆనందదాయకంగా ఉందన్నారు. గత 5 సంవత్సరాలుగా ఈ బ్యాంక్ పరిస్థితి చూస్తే చాలా ఆందోళనకలిగించిందన్నారు. ఎప్పుడు కూడా రాజకీయాలకు అతీతంగా పనిచేసిన బ్యాంకని అన్నారు. తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తొండపు దశరథ జనార్ధన్ బ్యాంక్ చైర్మన్‌గా వచ్చి విస్తృతంగా అవగాహన కల్పించారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలబడి పార్టీకి అంకితభావంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీలో ఎప్పటికీ కూడా ఆ గుర్తింపు ఉంటుందనడానికి నిదర్శనమే నెట్టెం రఘురాం నియామకమన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నెట్టెం రఘురామ్‌కు పదవి అలంకారం మాత్రమేనన్నారు. ఆయన గతంలోనే ఉన్నత పదవులు అలకరించారన్నారు. తన అనుభవంతో కేడీసీసీ బ్యాంక్ మరింత వృద్ధిలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. తన రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న నెట్టెం రఘురామ్ బ్యాంక్ చైర్మన్‌గా ప్రజలందరికీ జీవనోపాధి కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. పార్టీలో కానీ, నాయకుల మధ్య ఏ సమస్య వచ్చినా నవ్వుతు వాటిని షరిష్కరించగల సామర్థ్యం వున్న నాయకుడు నెట్టెం అంటూ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల



ముందు తనకి నెట్టెం రఘురామ్ బాటలో నడవాలని సూచించారన్నారు. తానేంచేసినా నెట్టెంతో చెప్పే చేస్తానన్నారు. పదవుల కోసం కాకుండా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి విజయం అందించిన నాయకుల్లో నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముందు వరుసలో వుంటారన్నారు. వీరిని టీడీపీ శ్రేణులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పదవులు లభిస్తాయన్నారు. పదవులు రాలేదని నిరాశ పడొద్దని హితవు పలికారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ నిజంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవి రఘురాంకు చిన్నదైనా సమర్థవంతమైన బాధ్యత కలిగిందన్నారు. ఉభయ రాష్ట్రాల్లో మంత్రిగా చేసి మరి ఇప్పుడు జిల్లాలో మంచి జెంటిల్‌మెన్ లీడర్‌గా ఉండి, మేం అందరం ఆప్కాబ్ చైర్మన్ ఇస్తారని అనుకున్నామన్నారు. కానీ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాలన్నారు. నిజంగా అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీలో కావచ్చు, స్వయంగా నాకు ఎమ్మెల్యేగా మేమే మీకు మద్దతిస్తామని నిలబెట్టి గెలిపించిన రఘురాంకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. అప్పటి నుండి ఇప్పటికీ నియోజకవర్గంలో ప్రతి విషయం కూడా వారితో చర్చించి అది నామినేట్ పోస్టు అయిన, పార్టీ పదవి పోస్టు అయినా వారితో చర్చించి నిర్ణయం తీసుక్ణుటున్నామన్నారు. తప్పకుండా వారి హయాంలో కేడీసీసీ బ్యాంక్‌ను ముందుకు తీసుకెళ్తారని ఆకాంక్షించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీరఘురామ్ మాట్లాడుతూ సభకు కొనకళ్ల అధ్యక్షత వహించడం తాను చాలా గౌరవంగా భావిస్తున్నానన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని శివనాథ్ ఘనమైన మెజార్టీ సాధించారు, నేను మంత్రిగా ఉన్నప్పుడు గద్దె రామమోహన్ గన్నవరం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు, ఆరోజున ఎన్నో కార్యక్రమాలు మేమిద్దం కలిసి చేశామన్నారు. విజయవాడ ఎంపీగా గద్దె రామమోహన్ చాలా గట్టి ముద్ర వేశారన్నారు. నేటికీ గ్రామాల్లో ఆయన ముద్ర ఈరోజుకీ కనపడుతుందన్నారు. శ్రీరాం రాజగోపాల్ 2009 నుంచి 4వ దఫా మొన్న పోటీచేసి మంచి మెజార్టీతో గెలుపొందారన్నారు. తామిద్దరం కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కొలికపూడి శ్రీనివాసరావును నేను 2020లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా అయిన నాటినుండే ఎక్కడెక్కడ అభ్యర్థులుండుంటే బాగుంటుందనే సంభాషణ జరిగిన విషయం, అది




చివరికి అటు తిరిగి ఇటు తిరిగి తిరువూరు నియోజకవర్గంలో అత్యంత మెజార్టీతో గెలిపించారన్నారు. నాగుల్‌మీరాతో తనకు 1995 నుంచి 30 సంవత్సరాల కాల ఆయనకు తనకు పరిచయమన్నారు. తనతోపాటు అనేక సభల్లో పాల్గొనేవారన్నారు. తనపట్ల అత్యంత అభిమానాన్ని చూపించే వ్యక్తి అన్నారు. నిజంగా ఈ రోజున ఆత్మీయత ఇంతటి ఘనంగా ప్రకటితమవుతుంది అనేది నేను ఊహించలేదు, ఒక్క జగ్గయ్యపేటే కాకుండా ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి చాలా మంది వచ్చారు, పదవి బాధ్యతలు తీసుకున్న దగ్గరకు అందరూ వచ్చారు. వేదికపై చాలా మంది మాట్లాడారు, నన్ను అభినందించిన అందరికీ కూడా హృదయపూర్వక కృతజ్ఞతలని ధన్యవాదాలు తెలిపారు.

కేడీసీసీ బ్యాంక్‌కు సంబంధించినంత వరకు తాను ఉదయం 8.49 నిమిషాలకు చార్జ్ తీసుకుని, నేను అక్కడే రెవ్యూ చేశానన్నారు. చాలా మంది పెద్దలు చెప్పినట్లుగా 1915లో స్థాపించిన ఈ బ్యాంకు పట్టాభి సీతారమయ్య చేతులమీదుగా లక్షా 50వేలు ముందు పెట్టుబడిగా పెట్టి మొదట ప్రారంభించారన్నారు. తొలి అసెంబ్లీ స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు స్థాపించిన విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ ఈ రెండు బ్యాంకుల్ని ఎన్టీ రామారావు సహకార వ్యవస్థని పునర్నిర్మించటంలో భాగంగా 1987లో సింగిల్ విండో విధానంతో విలీనం చేశారన్నారు. అది చాలా గొప్పగా పనిచేస్తావుందన్నారు. ఆ రకమైన సంస్కరణలు తీసుకురావటం ద్వారా రైతులకు గతంకన్నా ఎక్కువ లాభం చేకూరుతుంది అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముందన్నారు. అలాంటి బ్యాంక్ టర్నోవర్ 13500 కోట్లకు చేరుకుందన్నారు. భారతదేశంలో ఒన్ ఆఫ్ 3 బ్యాంక్ ఇది, ఇందాక చాలా మంది కేడీసీసీ బ్యాంక్ విషయమై చెప్పారు వారి సూచనలు, సలహాలని తీసుకుంటానని తెలిపారు. ఉదయం 6గంటలకు జగ్గయ్యపేటలో నియోజకవర్గంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నెట్టెంరఘురాంను వారి నివాసంలో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, రఘురాం, తాతయ్య ఒకే కారులో జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులతో భారీ ర్యాలీతో బయలుదేరి అంబర్‌పేట సత్యమ్మతల్లి దేవస్థానంలో నందిగామ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం అడ్డరోడ్డులో మైలవరం నియోజకవర్గ శ్రేణులతో భారీ ర్యాలీతో బయలుదేరి బందరు రోడ్డులోని కేడీసీసీ రీజనల్ కార్యాలయంలో రఘురాంను బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి, అర్చకులు పూర్ణకుంభాలతో స్వాగతం పలికి చాంబర్‌కు తీసుకెళ్లారు. ఆత్మీయ సభలో కార్పొరేషన్ చైర్మన్లు రావి వెంకటేశ్వరరావు, వీరంకి వెంకట గురుమూర్తి, గొట్టుముక్కల రఘురామ కాజు, శావల దేవదత్, గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు వేమూరి ఆనంద్ సూర్య, నాగుల్ మీరా, బుద్దా వెంకన్న, ఎంఎస్ బేగ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పెనమలూరు యువ నాయకులు బోడే వెంకట్రామ్, రాష్ట్ర పార్టీ నాయకులు గన్నే ప్రసాద్, కొత్త నాగేంద్రకుమార్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, ఉమ్మడి కృష్ణా జిల్లా పార్టీ నాయకులు, శ్రేణులు, రఘురాం అభిమానులు భారీగా తరలివచ్చి ఆత్మీయ సభను విజయవంతం చేశారు



# అఖండ విజయానికి వార్షికోత్సవం

## ఇక ఉద్యమంలా మొక్కల పెంపకం, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలం, (చైతన్యరథం): అఖండ విజయానికి ఏడాది పూర్తియిందని ఈ విజయాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి నియోజకవర్గంలో 1.25 లక్షల మొక్కలు నాటేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటిన సందర్భంగా అందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం...ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేద్దాం..ప్రతి ఒక్కరం మొక్కలు నాటుతామనే నినాదంతో ముందుకు సాగుతామని ప్రతిన చేశారు. ఈ ఏడాది ఒక్కో మండలంలో 25 వేలు చొప్పున సర్వేపల్లిలో 1.25 లక్షల మొక్కలు నాటబోతున్నామన్నారు. సచివాలయ ఉద్యోగులు, అన్ని శాఖల ఉద్యోగులు నాలుగు మొక్కల చొప్పున దత్తత తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జిలు, ప్రజాప్రతినిధులు కూడా ఆ బాధ్యత చేపట్టాల్సిందే. ఉష్ణోగ్రతలు క్రమేపి పెరిగిపోతున్న క్రమంలో భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఓ ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు.







# సీఎం చంద్రబాబు లక్ష్య సాధనకు పాటుపడదాం

## నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపిలుపు

నెల్లూరు, (చైతన్యరథం): పర్యావరణ సంరక్షణలో యువత భాగం కావాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు రూరల్ పరిధిలోని నగరవనంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తిక్, డీఎఫ్‌వో మహ్మద్ బాషా, ఆర్డీవో అనూష, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర కార్పొరేషన్ కమిషనర్ నందన్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వన మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఐక్య రాజ్యసమితి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ఈ రోజును పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 1 కోటి మొక్కలు నాటడం గొప్ప విషయమని, జిల్లాలో అధికారులు 4.25 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారన్నారు. విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండులు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30.5 శాతం మేర పచ్చదనం ఉందని, ఈ పచ్చదనాన్ని 2047 నాటికి 50 శాతానికి పెంచాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తాగే నీటి దగ్గరి నుంచి పీల్చే గాలి వరకు కాలుష్యం పెరిగిపోయిన నేపథ్యంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడితే రాష్ట్రం క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ను నిరోధించటానికి అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కలిసికట్టుగా కృషిచేసి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్, రీప్లేస్ అనే నాలుగు విధానాలతో కృషి చేయాలన్నారు. రోజు వారీ వినియోగంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు బదులుగా జూట్, వుడ్ తో చేసిన వస్తువులను ఉపయోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధం కేవలం నినాదంగానే కాకుండా ప్రజలందరి జీవన విధానంలో భాగమయినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం పర్యావరణ సంరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యార్థినులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఇళ్ల స్థలాలు లేనివారు ఎవరూ ఉండకూడదు
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో 76 లక్షలతో పాటూరులో చేనేత క్లస్టర్
- సోలార్ విద్యుత్ పై అవగాహన కల్పించండి
- ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే

కోవూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో మొక్కలు నాటారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి వారికి అవసరం అయిన పనులు చేయించుకోవాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 76 లక్షల వ్యయంతో పాటూరు చేనేత క్లస్టర్





వచ్చిందని వివరించారు. రానున్న రోజుల్లో ఎస్టీ ప్రజలకు మరింత మేలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో ఎస్టీ ప్రజలు ఎవరైనా ఉండి వారికి పక్కా ఇళ్లు లేకపోయినా, స్థలాలు లేనివారికి తప్పకుండా ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అలాగే అవినీతికి తావు లేని అభివృద్ధే తమ నినాదమని, సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. గుమళ్లదిబ్బ గ్రామంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని, సమస్యలను వీలైనంత త్వరగా దశలవారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోవురు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోట్లకు చిరునామా మాజీ సీఎం జగన్

## విరుచుకుపడిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటుకు జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. వెన్నుపోటు అనే పదాన్ని ఉచ్చరించే అర్హత జగన్‌కి గానీ.. వైస్సార్సీపీ నేతలకు గాని లేదని అయన వ్యాఖ్యానించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తుంటే దాన్ని వెన్నుపోటు అంటావా అంటూ అయన ప్రశ్నించారు. జన్మనిచ్చిన తల్లికి, తోడ బుట్టిన చెల్లికి వెన్నుపోటు పొడిచిన నీచుడు జగన్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చిన జగన్.. వెళ్లి బెంగుళూరు ప్యాలెస్ లో కూర్చుకున్నాడని ఏద్దేవా చేశారు. వై ఎస్ వివేకానందా రెడ్డిని గొడ్డలి పోటు పొడిచింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు.. ఉండవల్లి అరుణ్ కుమార్, వైఎస్ ఆత్మ కేవీపీ, సూరీడులను



వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.. ఆస్తి కోసం షర్మిలను ఇంటి నుంచి గేంటేసి.. వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైస్సార్సీపీ పనికిమాలిన పార్టిగా కోటంరెడ్డి అభివర్ణించారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని కోటంరెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డికి సిగ్గులేకుండా స్టేట్మెంట్స్ ఇస్తే.. వాటిని వైస్సార్సీపీ నేతలు మూర్ఖుల్లాగా ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. వైస్సార్ ను అభిమానించే నేతలు ఒక్కరైనా వైసీపీలో ఉన్నారా అని అయన ప్రశ్నించారు. వారందరినీ జగన్ వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. రౌడీ షీటర్స్ ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ ని రౌడీషీటర్ అనాలా..? శాడిస్ట్ అనాలా అని ప్రశ్నించారు. జిల్లాలో ఉండే వైస్సార్సీపీ నేతలకు దమ్ము దైర్యం ఉంటె తన ప్రశ్నలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మామిడాల మధు, పిట్టి సత్యనగేశ్వర రావు, కువ్వరపు బాలాజీ, తంబి సుజన్ కుమార్, అంచురు శ్రీనివాసులు నాయుడు, సుభాన్ భాష పీరిగల నవీన్, పాల్గొన్నారు.

# చెట్లను కాపాడు కోకుంటే స్వచ్ఛమైన గాలినీ కొనుక్కోవాల్సిందే

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరిటాల శ్రీరామ్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు జాగ్రత్తగా పని చేయాలని సూచన**

ధర్మవరం, (చైతన్యరథం): మొక్కలు విరివిగా నాటి..వాటిని మనం కాపాడుకోకపోతే.. రేపు స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటి.. నీరు పోశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. అదే సమయంలో మానవాళికి ప్రమాదకంగా మారిన ప్లాస్టిక్ ను కూడా పూర్తిగా నిషేధించాలన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ధర్మవరం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో శ్రీరామ్





సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన పనులు.. కొన్ని ఫిర్యాదులపై చర్చించారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నా. కూలీలకు పని కల్పించాలన్నా మీ పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. మీరు సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. లేదంటే ఆ ఆరోపణలు ప్రభుత్వం మీద పడుతాయన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా.. ఈ ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# కరోనాపై అప్రమత్తం

**అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**

**అనంతపురం తొలి కేసు నమోదు కావడంతో ముందుజాగ్రత్తలు**

**వైద్య, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన**




అనంతపురం, (చైతన్యరథం): నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో పాటు ఫోన్ లో మాట్లాడారు. కరోనా పై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్రవాతావరణం ఉండకూడదని, డ్రైన్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శానటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్లు కరోనా పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని.. తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి

**దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన కురిచేడు రోడ్డు, బోధనం పాడు, కొండవద్ద ఇండస్ట్రియల్ కారిడార్ వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దర్శి టీడీపీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. మొక్కలు నాటారు. కన్నతల్లి లాంటి పుడమితల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరం బాధ్యతగా తీసుకుందామన్నారు. ప్రకృతికి హాని కలిగించే ప్లాస్టిక్ ను విడనాడదామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సావాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ



సీఎం పవన్ ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్టం లో ఒక్కరోజే రికార్డు స్థాయిలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. వనమహోత్సవంలో ప్రతిఒక్కరం భాగస్వాములవుదామన్నారు. మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందామన్నారు. మన దర్శి నియోజకవర్గంలో కూడా ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పల్లెలో, పట్టణంలో ప్రతి సందర్భం కు మన ఇంట్లో ఒక బర్తడే అయినా, మన ఇంట్లో ఒక బారసాలైనా, మన ఇంట్లో ఒక పెళ్లి అయిన గుర్తుగా ఒక మొక్క నాటాలన్నారు. ఆ మొక్క మన ప్రాణాలను రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తుందన్నారు. మొక్కలు పెంచండి భవిష్యత్తు తరాలను కాపాడాలన్నారు. అందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల ఎంపీడీవో కృష్ణ మూర్తి, లలిత కుమారి, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# ఘనంగా పర్యావరణ దినోత్సవం

**చెట్లు నాటిన నరసింహయాదవ్ బృందం**

తిరుపతి, (చైతన్యరథం): ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహూత్సవం-2025 సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి క్రొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు తిరుపతి ముత్యారెడ్డి పల్లి సర్కిల్ వద్ద రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్ చెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం... ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం.... ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం.... ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని, ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని... పచ్చని చెట్టే ప్రగతికి సోవాన మార్గమని గుర్తెరిగి... ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ, ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుతానని... చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వామినవుతానని, జీవన క్షయం చెందే ప్రత్యామ్నాయ వస్తువులు గురించి అవగాహన పెంచుతానని, వనాలను నరకనని, నరకనివ్వనని. విరివిగా మొక్కలు నాటుతానని, ఇంటా బయటా, అన్ని చోట్లా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటుదామని పర్యావరణాన్ని కాపాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చినబాబు, డివిజన్ అధ్యక్షులు మధు, తేజస్విని బాబు, నాగేంద్ర బాబు, కొండారెడ్డి, ఆమదాల తులసీదాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పెండింగ్ నిధుల విడుదల హర్షణీయం

**- విజిలెన్స్ విచారణలో నిలిచిపోయిన బిల్లులకు నిధులు విడుదల చేయాలి**

**- రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్‌కు వీరంకి గురుమూర్తి, లక్ష్మీసుభాషిణి వినతి**

అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పెండజింగ్ నిధులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకటగురుమూర్తి, మొవ్వా లక్ష్మీ సుభాషిణి హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన మెటీరియల్, అడ్మిన్ నిధులు రూ. 1,136 కోట్లు రాష్ట్రానికి మంజూరయ్యాయి, మెటీరియల్ నిధులు రూ.960.15 కోట్లు, అడ్మిన్ నిధులు రూ.176.35 కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు వీరంకి వెంకటగురుమూర్తి, మొవ్వా లక్ష్మీ సుభాషిణి గురువారం రాష్ట్ర ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. పెండింగ్ బిల్లులతోపాటు ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పలు అంశాలు, సమస్యలను వివరించి విజిలెన్స్ విచారణలో నిలిచిపోయిన నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా గురుమూర్తి, సుభాషిణి మాట్లాడుతూ.. 2014-19 సంవత్సరాల్లో పెండింగ్ బిల్లులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, విజిలెన్స్ విచారణలో 21 శాతం, 6 శాతం నిలుపుదల చేసిన నిధులు సైతం విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ సానుకూలంగా స్పందించారని, ఆన్ గోయింగ్‌లో ఉండ ఆన్‌లైన్‌లో అప్లోడ్ అయిన, పనులకు సంబంధించిన నిధులు తక్షణం విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే, క్లోజ్డ్ మోడ్ లో ఉన్న ఎఫ్‌టీఓ లను ఆన్ గోయింగ్లో కి తీసుకురావటానికి కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని, సంప్రదింపులు పూర్తయిన తరువాత సంబంధిత నిధులు కూడా త్వరలో విడుదల చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, హామీ ఇచ్చినట్లు తెలిపారు.





జీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న మక్కెన మల్లికార్జునరావును అభినందించిన వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్న, నాయుడు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

# ఇది పేదల ప్రభుత్వం

## సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ: పేద ప్రజల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దశాబ్ద కాలంగా సాగిన ఎన్డీఏ పాలనలో ప్రజలను పేదరికం నుంచి బయటపడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధ భారత్‌ను రూపుదిద్దేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.

**మంత్రులు ఉత్సాహంగా పనిచేయాలి**

మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈ సందర్భంగా బుధవారం దాదాపు నాలుగు గంటల పాటు సాగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మంత్రులు మరింత మెరుగైన పాలన అందించడంపై దృష్టి పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మోదీ మంత్రులను ఉద్దేశించి మాట్లాడారు. మన ముందు పెద్ద లక్ష్యాలు వున్నాయని... సమయం మాత్రం పరిమితంగానే ఉందని చెప్పారు. కాగా మంత్రిమండలి సమావేశానికి ముందు జన, కులగణన షెడ్యూల్‌ను కేంద్ర హోం శాఖ ప్రకటించింది. జన, కులగణనతో ముడిపడే నియోజకవర్గాల పునర్ విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రానున్న రోజుల్లో భారత్ పెద్ద వ్యాపార, వాణిజ్య దేశంగా మారబోతోందని, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా కేంద్ర మంత్రులంతా విధిగా ఆయా ప్రాంతాల్లో ఒక్క రోజు గడపాల్సిందేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 11 ఏళ్ళ పాలన, ప్రభుత్వం సాధించిన విజయాలపై కేబినెట్ కార్యదర్శి స్వామి నాథన్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వైద్య, నీటి వనరుల శాఖలపై ఆరోగ్య కార్యదర్శి పూన్య శ్రీవాస్తవ, జలవనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ప్రజెంటేషన్ ఇచ్చారు. రహదారులు సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ఆ శాఖ కార్యదర్శి ప్రజెంటేషన్ ఇచ్చారు.

**భారీ లక్ష్యాలు సాధించాలి...**

రానున్న రోజుల్లో అనేక భారీ లక్ష్యాలను సాధించాలని ప్రధాని మోదీ మంత్రులకు సూచించారు. నీటి సంరక్షణ కార్యక్రమాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఉపయోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భారత్ పెద్ద వ్యాపార దేశంగా మార బోతోందని అందుకు అనుగుణంగా ఉత్పత్తుల నాణ్యత, మెరుగైన పాలన అవసరం అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు రెండితలు అయిన విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్ళాలని మంత్రులకు ప్రధాని సూచించారు.

# మహిళల శౌర్యానికి చిహ్నం..

*- సిందూర మొక్క నాటిన ప్రధాని మోదీ*



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని తన అధికార నివాస ప్రాంగణంలో 'సిందూర' మొక్కను నాటారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో పాకిస్థాన్లో భారత్ చేసిన యుద్ధంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహిళా బృందం ఇచ్చిన ఈ మొక్కను.. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటారు. అందుకు సంబందించిన ఫొటోలను 'ఎక్స్' వేదికగా పంచుకున్న ఆయన ప్రత్యేక పోస్టు పెట్టారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్‌తో భారత్ చేసిన యుద్ధంలో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందిన తల్లులు, సోదరీమణులు తమ వీర పరాక్రమాలను ప్రదర్శించారు. ఇటీవల నేను గుజరాత్‌లో పర్యటన చేసిన సమయంలో ఆ మహిళా బృందం నన్ను కలిసింది. అప్పుడే వారు నాకు ఈ మొక్కను అందించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటారు. ప్రధానమంత్రి నివాసంలో ఈ మొక్కను నాటే గొప్ప అవకాశం నాకు దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ మొక్క మన దేశ మహిళా శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన చిహ్నంగా నిలుస్తుందని ప్రధాని మోదీ పోస్టు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను జత చేశారు. కాగా.. పహల్గాంలో ఉగ్రవాదులు మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేశారు. ఈ ఘటన తర్వాత ప్రతీకారానికి సిద్ధమైన భారత్ 'ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌పై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలోనే ప్రధానికి మహిళల శౌర్యానికి చిహ్నంగా సిందూర పేరుతో మొక్కను 1971 యుద్ధంలో భాగమైన మహిళా బృందం బహూకరించింది.

# ఎన్‌కౌంటర్‌లో మావోల కీలక నేత సుధాకర్ మృతి



రాయపూర్: మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్ కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొ త్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం.

**మరికొందరు సీనియర్లు కూడా..**

ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్చార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు బస్తర్ ఐజీ పి. సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబందించిన సమాచారం వెల్లడి కాలేదు.

వచ్చే ఏడాది మార్చినాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. పలువురు మావోయిస్టులను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఆయోధ్య రామ్‌దర్బార్‌లో విగ్రహాల ప్రతిష్ఠ



అయోధ్య: ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య బాల రాముడి ఆలయంలో రెండో దశ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం గురువారం జరిగింది. రామ్‌లల్లా ఆలయం తొలి అంతస్తులో ఏర్పాటుచేసిన రామ్ దర్బార్‌లో విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రామదర్బార్లో విగ్రహాలకు ఆయన హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణలోని ఏడు ఉపాలయాల్లో కూడా విగ్రహ ప్రతిష్ఠలు జరిగాయి. ఉదయం 11.45 గంటలకు అభిజిత్ ముహూర్తంలో ప్రారంభమైన ప్రధాన కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. మొత్తం 101 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన యోగి ఆదిత్యనాథ్ తొలుత హనుమాన్ గడీలోని ఆలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత రామాలయ కాంప్లెక్స్‌కు చేరుకొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మహంత్ నృత్యగోపాల్ దాస్ జన్మదిన వేడుకల్లో పాల్గొననున్నారు.

## మాజీ ఎంపీతో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రీ వివాహం



పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రీ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పూరీ మాజీ ఎంపీ, బిజు జనతాదళ్ (బీజేడీ) నేత పినాకీ మిశ్రాను ఆమె వివాహమాడారు. ఇటీవల వీరి పెళ్లి జర్మనీలో రహస్యంగా జరిగింది. సంప్రదాయ దుస్తుల్లో ఉన్న వీరిద్దరికి సంబంధించిన ఫొటోలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీని గురించి మహువా, మిశ్రా ఇప్పటివరకు ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు.

పినాకీ మిశ్రా రాజకీయ నాయకుడు. సుప్రీంకోర్టు న్యాయవాది. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక స్టీఫెన్స్ కళాశాల పూర్వ విద్యార్థి. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి లా గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 1996లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఆయన ఒడిశాలోని పూరీ నియోజకవర్గ ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత బిజు జనతాదళ్ (బీజేడీ) లో చేరారు. 2009, 2014లో అదే నియోజకవర్గం నుంచి మళ్లీ గెలుపొందారు. మహువా మొయిత్రా పశ్చిమ బెంగాల్లోని కరీంపూర్ ఎమ్మెల్యేగా పని చేశారు. 2019లో టీఎంసీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె కృష్ణనగర్ ఎంపీగా గెలుపొందారు. 2024లో పార్లమెంట్లో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలతో ఆమె లోక్‌సభ సభ్యత్వం కోల్పోయారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 50 వేల పైచిలుకు ఓట్లతో అధిక్యంతో ఆమె గెలుపొందారు. అయితే.. ఆమె రహస్యంగా వివాహం చేసుకోవడం తాజాగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# రష్యా యుద్ధానికి కిమ్ భేషరతు మద్దతు



ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ఉత్తరకొరియా నుంచి రష్యాకు తిరుగులేని మద్దతు అందింది. పాంగ్యాంగులో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు భేటీ అయ్యారు. ఈసందర్భంగా కీవ్‌తో యుద్ధానికి రష్యాకు తాము భేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ వ్యాఖ్యానించారు. ఈమేరకు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది 'ఉక్రెయిన్తో యుద్ధం విషయంతో సహా అన్ని కీలకమైన అంతర్జాతీయ రాజకీయ సమస్యలలో రష్యా వైఖరినీ, ఆ దేశ విదేశాంగ విధానాలకు ఉ.కొరియా భేషరతుగా మద్దతిస్తోంది' అని కిమ్ పేర్కొన్నారు. ఈ భేటీలో ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం వంటి పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. కుర్స్క్ ప్రాంతం పునర్నిర్మించే అంశంపైనా మాట్లాడుకున్నారు. షోయిగు ఉ.కొరియాలో పర్యటించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి. ఆయన మార్చిలోనే ఈ దేశంలో పర్యటించి కిమ్‌తో భేటీ అయ్యారు. అప్పుడు కూడా రష్యా తన సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతను కాపాడుకునేందుకు చేస్తోన్న పోరాటంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కిమ్ స్పష్టంచేశారు.

రష్యా తరపున తమ బలగాలు ఉక్రెయిన్ సైన్యంతో పోరాడుతున్నాయనే విషయాన్ని ఈ ఏడాది ఏప్రిల్లో ఉ.కొరియా ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. దీనికి కొన్నిరోజుల ముందే రష్యా కూడా ఈ విషయాన్ని వెల్లడించింది. రష్యా-ఉత్తర కొరియాల మధ్య జరిగిన పరస్పర రక్షణ ఒప్పందంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ఎంతమంది సైన్యం ఉన్నారనే విషయం మాత్రం బయట పెట్టలేదు. అయితే, 10నుంచి 12వేల మందికిపైగా బలగాలు ఉండవచ్చని ఉక్రెయిన్ నిఘా సంస్థ, దక్షిణ కొరియా అధికారులు గతంలో పేర్కొన్నారు. దీనికి ప్రతిగా రష్యా అత్యాధునిక ఆయుధాలు, అత్యున్నత సాంకేతికతను కిమ్‌కు అందిస్తున్నట్లు తెలుస్తోంది. గత మూడేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీనికి ముగింపు పలికేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ యుద్ధం ముగించి ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు కూడా జరుగుతున్నాయి.


# వీసాల కోసం.. సోషల్ మీడియా ఖాతాల రద్దు




విదేశీ విద్యార్థులకు వీసాల మంజూరుకు ముందు వారి సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేయాలన్న అమెరికా ప్రభుత్వ నిర్ణయం భారతీయ విద్యార్థుల్లో గుబులు రేపుతోంది. దాంతో వివాదానికి దారితీస్తాయని భావిస్తోన్న పోస్టులను డిలీట్ చేస్తున్నారు. అక్కడితో ఆగకుండా వారి సోషల్ మీడియా ఖాతాలను తొలగిస్తున్నారని జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వీసా ఇంటర్వ్యూల సమయంలో వారి రాజకీయపరమైన అభిప్రాయాలు తప్పుగా అర్థం చేసుకుంటారేమోననే ఆందోళన ఇందుకు కారణమవుతోంది. మామూలుగా చేసే కామెంట్, ఎలాంటి హాని తలపెట్టని పోస్టును కూడా పరిగణనలోకి తీసుకొని వీసాను ఎక్కడ తిరస్కరిస్తారోనని భయపడుతున్నారు. అమెరికా అధికారులు అనుమతించని కంటెంట్‌ను లైక్ లేక షేర్ చేయడం వల్ల ఇబ్బంది ఎదురవుతుందని, ఇలా ఆకస్మికంగా పోస్టులు, ఖాతాలు తొలగించడం కూడా అనుమానాలు రేకెత్తిస్తుందని వీసా కౌన్సిలర్లు హెచ్చరిస్తున్నారు. విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారు గత ఐదేళ్ల కాలానికి సంబంధించి సోషల్ మీడియా వివరాలు అందించాలని ఇమిగ్రేషన్ అధికారులు కోరతారని నిపుణులు వెల్లడించారు. దాంతో వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి వీలు కలుగుతుందన్నారు. వారి నేపథ్యం వీసా లక్ష్యాలకు సరిపోతుందా లేదా..? అని తనిఖీ చేస్తారు. చిన్నపాటి రాజకీయ కార్యకలాపాలు, వివాదాస్పద కామెంట్లను వీసా పరిశీలన సమయంలో అనుమానాస్పదంగానే పరిగణిస్తారని హెచ్చరిస్తున్నారు.

# 'మేడమ్ ఎన్' వలలో భారత ఇన్ఫ్లుయెన్సర్లు!





పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ (ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్) కింద పనిచేసే.. ఓ మహిళా వ్యాపారవేత్త భారత ఇన్ఫ్లుయెన్సర్లను గూఢచర్యంలోకి లాగుతోంది. పాకిస్థాన్‌కు చెందిన నోషబ షెహజాద్ మసూద్ లాహోర్‌లో జయాన ట్రావెల్స్ అండ్ టూరిజం పేరిట సంస్థను నడుపుతోంది. షెహజాద భర్త పాక్ సివిల్ సర్వీసెస్‌లో పనిచేసి రిటైర్ అయ్యాడు. షెహజాదకు నిఘా సంస్థ ఐఎస్ఐతో బలమైన సంబంధాలున్నాయి. భారత్‌కు చెందిన జ్యోతి మల్హోత్రావంటి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పాకిస్థాన్‌లో పర్యటించేందుకు ఆమె సాయం చేస్తోంది. ఐఎస్ఐ ఆమెకు పెట్టిన కోడ్ నేమ్ 'మేడమ్ ఎన్'.

హిందూ, సిక్కు యాత్రికులకు పాకిస్థాన్‌లో పర్యటనలు ఏర్పాటు చేయించేది షెహజాదకు చెందిన సంస్థ ఒక్కటే. ఇది అక్కడి ప్రభుత్వానికి చెందిన ఎవాక్యూ ట్రస్ట్ ప్రాపర్టీ బోర్డుతో కలిసి పనిచేస్తోంది. దీనినిబట్టే ఆమెకు ఆ దేశ సైన్యం, ఐఎస్ఐతో ఉన్న బలమైన సంబంధాలు తెలుస్తాయి. ఈమె సంస్థ భారత్‌లోని ఢిల్లీవంటిచోట్ల ట్రావెల్ ఏజెంట్లను నియమించుకొన్నట్లు తెలుస్తోంది.

తాజాగా భారత్‌లో గూఢచర్యం ఆరోపణలపై పలువురు ఇన్ఫ్లుయెన్సర్లు అరెస్టయ్యారు. వారిని ఇంటరాగేషన్ చేయగా.. షెహజాద్ పాత్ర వెలుగు చూసింది. భారత్‌లో ఆమె దాదాపు 500మందితో స్లీపర్ సెల్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నిస్తున్నట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి పాక్ ఐఎస్ఐ, ఆర్మీనుంచి ఆమెకు స్పష్టమైన సూచనలు వచ్చాయి. పాక్‌కు వచ్చిన భారత ఇన్ఫ్లుయెన్సర్లను పాక్ సైనిక అధికారులు, ఐఎస్ఐకు షెహజాదనే పరిచయం చేస్తోంది. మన దేశంలోని దాదాపు 3,000 మంది ఈ సంస్థనుంచి సాయం పొందినట్టు తెలుస్తోంది. వీరిలో దాదాపు 1500మంది ఎన్నారైలు గత ఆరు నెలల్లోనే ఆ దేశాన్ని సందర్శించారు.

న్యూఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్యకార్యాలయంలో వీసా విభాగంలో ఈమెకు విశేషమైన పలుకుబడి ఉంది. అక్కడి ఫస్ట్ సెక్రటరీ (వీసా) సుహైల్ కమర్, కౌన్సిలర్ (ట్రేడ్) ఉమర్ ఫ్రేయర్‌తో బలమైన సంబంధాలున్నాయి. ఆమెనుంచి వచ్చే ఒక్క ఫోన్‌కాల్‌తో కోరుకున్న వారికి పాక్ వీసా లభించేది. అదే కార్యాలయంలో వీసా ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎహసాన్ ఉర్ రెహ్మాన్ అలియాస్ డానిష్‌తో బలమైన పరిచయం ఉంది. 'మేడమ్ ఎన్' రికమండేషన్ లేదా స్పాన్సర్‌షిప్ ఉంటే భారతీయులకు విజిటర్ వీసా వచ్చేసేది. జ్యోతి మల్హోత్రా వ్యవహారం వెలుగు చూడటంతో డానిష్‌ను భారత్‌నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే.

## దుకాణంలోకి దూసుకొచ్చిన ఏనుగు



థాయ్ లాండ్లోలోని ఖావ్ యాయ్ జాతీయ పార్కునుంచి బయటకి వచ్చిన ఓ అడవి ఏనుగు సమీప కిరాణం దుకాణంలోకి చొరబడింది. బాగా ఆకలిగా ఉందేమో.. అరల్లో ఉంచిన ఆహార పదార్థాలను ఇష్టానుసారం కింద పడేసి విధ్వంసం సృష్టించింది. భారీగా ఉన్న ఈ ఏనుగు దుకాణంలోని కౌంటరు ముందు నిలబడి ఉండగా.. జాతీయ పార్కు సిబ్బంది అదిలించే ప్రయత్నం చేసినా అక్కడి నుంచి కదల్లేదు. చిరుతిళ్లతో ఉన్న ఓ సంచిని తన తొండంతో పట్టుకొని వెనుదిరిగింది. అరటిపళ్లు, స్నాక్స్ తిన్న ఏనుగు తమ జోలికి మాత్రం రాలేదని షాక్ నుంచి తేరుకొన్న దుకాణ యజమానురాలు తెలిపారు. 30 ఏళ్ల వయసున్న ఈ మగ ఏనుగు ఆహారం కోసం తరచూ పార్కు సమీపంలోని ఇళ్లలోకి వెళుతూ ఉంటుందని, కిరాణం దుకాణంలోకి చొరబడటం ఇదే మొదటిసారని పార్కు సిబ్బంది తెలిపారు.

## యూఎస్‌లో వలసదారుల వేట

- ఒకేరోజు 2వేలమంది అరెస్ట్

- బెంబేలెత్తుతున్న వలసదారులు

అమెరికాలో రికార్డు స్థాయిలో అరెస్టులు చోటుచేసుకొన్నాయి. ఒకేరోజు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు 2,000 మందికి పైగా అరెస్టు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ట్రంప్ సహాయకులు స్టీఫెన్ మిల్లర్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నియోమ్ ఇటీవలే ఐసీఈ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. రోజుకు 3,000 మంది వలసదారులను అరెస్టు చేయాలని చెప్పారు. మంగళవారం ఒక్కరోజే 2,200 మందిని అదుపులోకి తీసుకొన్నారని ఎన్బీసీ న్యూస్ పేర్కొంది. ఇది ఐసీఈ డిపార్ట్మెంట్ చరిత్రలోనే ఓ రికార్డ్. ఉన్నతాధికా రులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఐసీఈ అధికారులు ఆల్టర్నేటివ్ టు డిటెన్షన్ (ఏటీడీ) ప్రోగ్రామ్ కింద నమోదు చేసుకొన్న వారిని లక్ష్యంగా చేసుకొన్నట్టు తెలుస్తోంది.. పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించిన వ్యక్తుల కారణంగా సమాజానికి ఎలాంటి ముప్పు లేకపోతే.. వారిని యాంకిల్ మానిటర్లు, స్మార్ట్‌ఫోన్ యాప్పు, ఇతర జియోలొకేషన్ పరికరాలతో గమనిస్తుంటారు. వారు తరచూ ఐసీఈ కేంద్రాల్లో హాజరు కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం అధికారులు ఏటీడీలో నమోదైన వలసదారులను ఐసీఈ ఆఫీస్‌లో హాజరుకావాలని పెద్దఎత్తున సందేశాలు పంపిస్తున్నారు. వారు రాగానే అరెస్టు చేస్తున్నారు. వీరికి బేడీలు వేసి కార్లలో తరలిస్తున్నారు. ఇలా హాజరయ్యేవారిలో చాలామంది అధికారులు నిర్దేశించినప్పుడల్లా గడువు తప్పకుండా ఐసీఈ కేంద్రాల్లో హాజరైనవారున్నారు. ఇక గతంలో ఐసీఈ పిలుపు వచ్చినా హాజరుకాని వారుంటే మాత్రం.. అలాంటివారు డిపోర్టేషన్ ముప్పును ఎదుర్కొంటున్నారు.

దీనిపై ఐసీఈ ప్రతినిధి మాట్లాడుతూ "తాజాగా తాము అరెస్టు చేసిన వారిని ఈ ప్రోగ్రామ్ నుంచి తొలగించాలని ఇమిగ్రేషన్ జడ్జి గతంలో ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు వాటిని అమలుచేస్తున్నాం" అని పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మిలియన్ల కొద్దీ వలసదారులను వెనక్కి పంపిచేస్తానని హామీ ఇచ్చారు. కానీ, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం ఐసీఈకి సాధ్యం కాదని ఆ సంస్థ మాజీ అధికారి పేర్కొన్నారు. గణాంకాల ప్రకారం ఈ సంస్థ ప్రస్తుతం 20,000 యాంకిల్ మానిటర్లను వినియోగిస్తోంది. వీటిని ధరించిన వారందరూ అధికారుల ఎదుట హాజరైనప్పుడు అరెస్టులు చేస్తున్నారు. ఈ చర్యలతో పత్రాలు లేకుండా వచ్చిన చాలామంది వలసదారుల్లో భయం రేకెత్తుతోంది.

### బెంగళూరు తొక్కిసలాట ఘటన..

# ఆర్సీబీ, కేఎస్‌సీఏపై కేసు నమోదు

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై బెంగళూరులోని కబ్బన్ పార్క్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెం ట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని భారతీయ న్యాయ సంహితలోని ఐదు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

**కేసు విచారణ సీఐడీ చేతికి..**

మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.

స్టేడియం వద్ద 2.5 లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1980 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్‌పీఎఫ్ ప్లాటూన్లు (325 మంది సిబ్బంది)ని మోహరించి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది. 1, 6, 7, 17-21 గేట్ల వద్ద ప్రాణనష్టం జరిగినట్లు పేర్కొంది. వైద్య సహాయం వెంటనే అందించామని.. క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొంది.

**కర్ణాటక హైకోర్టు విచారణ**

**- సుమోటోగా కర్ణాటక హైకోర్టు విచారణ**




ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులో సంభవించిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయ స్థానానికి వివరించింది. తొక్కిసలాట ఘటనపై విమర్శలు రావడంతో ఈ వ్యవహారాన్ని హైకోర్టు సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. "వేడుక కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంగా మారింది. ఈ దుర్ఘటన వెనుక కారణాలను తేల్చాల్సిన అవసరం ఉంది. ఇలాంటి ఘటనలను మనం నివారించలేమా.. భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే ఏం చేయగలం.. అన్నవి ఆలోచించాలని కోర్టు అభిప్రాయపడింది.

అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది వాదిస్తూ.. రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని భద్రతా ఏర్పాట్లు చేశాం. వాటర్ ట్యాంకర్లు, అంబులెన్సులు, కమాండ్ అండ్ కంట్రోల్ వాహనాలను సిద్ధంగా ఉంచాం. ఈ స్టేడియం సామర్థ్యం 35వేలు మాత్రమే. సాధారణ సమయాల్లో 30వేల టికెట్లు మాత్రమే ఇస్తారు. కానీ, బుధవారం నాటి కార్యక్రమానికి దాదాపు 2.5లక్షల మందికి పైగా అభిమానులు వచ్చారు. అందరినీ లోపలికి పంపిస్తారని వారు భావించారు. మధ్యాహ్నం నుంచే రద్దీ మొదలవ్వగా.. సాయంత్రానికి కిక్కిరిసిపోయి పరిస్థితి చేయిదాటిపోయిందని వివరించారు.

తాము నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించలేదని ప్రభుత్వం ఈ సందర్భంగా తెలిపింది. ఈ విషయంలో న్యాయస్థానం ఎలాంటి ఆదేశాలిచ్చినా పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. వాదనలు విన్న ధర్మాసనం దీనిపై తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి (జూన్ 10వ తేదీకి) వాయిదా వేసింది.

**ఆర్సీబీ యాజమాన్యం పోస్టుపై విచారణ**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవం ఆపై జరిగిన తొక్కిసలాటకు సంబంధించి టీం యాజమాన్యం విచారణ ఎదుర్కోబోతోంది. వీరితో పాటు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ సభ్యులను కూడా విచారించనున్నారు. ఆర్సీబీ క్రికెటర్లకు సత్కార వేడుకను ప్లాన్ చేయడంలో వీరి పాత్రను ఇప్పుడు బెంగళూరు పోలీసులు, ఇంకా మెజిస్టీరియల్ విచారణ ప్యానెల్ సమీక్షిస్తోంది. ముఖ్యంగా తొక్కిసలాటకు కొన్ని గంటల ముందు ఆర్సీబీ మేనేజ్‌మెంట్ పెట్టిన సోషల్ మీడియా పోస్ట్‌పై విచారణ జరగనుంది. ఆర్సీబీ క్రికెట్ టీం విజయాన్ని పురస్కరించుకుని బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియంలో విజయోత్సవం, ఆపై జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా, 47 మంది గాయపడిన సంగతి తెలిసిందే. అయితే, ఘటనకు కొన్ని గంటల ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం సోషల్ మీడియా 'ఎక్స్'లో ఈవెంట్ కు సంబంధించి అధికారికంగా ఒక పోస్ట్ పెట్టింది.

జూన్ 4వ తేదీ మధ్యాహ్నం గం. 3:14కు ఆర్సీబీ అఫీషియల్ 'ఎక్స్' హ్యాండిల్‌లో ఈ పోస్ట్ పెట్టింది. 'విక్టరీ పరేడ్ తర్వాత చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు జరుగుతాయి. అందరూ రోడ్‌షోను శాంతియుతంగా ఆస్వాదించగలిగేలా పోలీసులు, ఇతర అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని మేము అందరు అభిమానులను అభ్యర్థిస్తున్నాము. ఉచిత పాస్‌లు (పరిమిత ప్రవేశం)ంప్ట్రశీజూ.తీశీఝశ్రీఎష్ట్రుశ్రీశ్రీవఅస్త్రవతీం.ఎశీఎలో అందుబాటులో ఉన్నాయని సదరు పోస్ట్‌లో పేర్కొన్నారు. దీనిపైనే ముఖ్యంగా దర్యాప్తు చేయనున్నారు.

**ఒక్కో కుటుంబానికి ఆర్సీబీ రూ.10 లక్షల సాయం**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది కుటుంబాలకు ఆర్థిక సాయం చేసేందుకు ఆ జట్టు యాజమాన్యం ముందుకొచ్చింది. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ పేజీలో పోస్టు చేసింది. అంతేకాకుండా ఈ ఘటనలో క్షతగాత్రులైన వారికి చికిత్స కోసం ఆర్సీబీ కేర్స్ పేరిట నిధులు సేకరించాలని నిర్ణయించింది. మరోవైపు మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

తొక్కిసలాట వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం. మీడియాలో వచ్చిన కథనాలతో ఈ ఘటన గురించి మాకు తెలిసింది. అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది. మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత కీలకం. దీని గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలను రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ సందర్భంగా మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. అందరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాం.. అని ఆర్సీబీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

## తొలిటెస్ట్‌కు జట్టును ప్రకటించిన ఇంగ్లండ్

లీడ్స్: టీమిండియా త్వరలో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తోనే 2025-2027 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) సర్కిల్ ప్రారంభంకానుంది. ఇప్పటికే శుభమన్ గిల్ కెప్టెన్‌గా 18 మందితో భారత జట్టును ఎంపిక చేశారు. జూన్ 20 నుంచి హెడింగ్లీ వేదికగా తొలి టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కోసం బెన్‌స్టోక్స్ కెప్టెన్‌గా 14 మందితో ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. పేసర్ గాస్ అట్కిన్‌సన్ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు.

తొలి టెస్టుకు ఇంగ్లాండ్ టీమ్: బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రెడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

**ఇంగ్లాండ్ టెస్టు సిరీసు భారత జట్టు**

శుభ్మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

**సిరీస్ షెడ్యూల్..**

*తొలి టెస్ట్ - జూన్ 20-24, వేదిక హెడింగ్లీ, లీడ్స్*

*రెండో టెస్ట్ - జులై 2-6. వేదిక: ఎడ్జ్‌బాస్టన్ బర్మింగ్‌హామ్*

*మూడో టెస్ట్ - జులై 10-14, వేదిక లార్డ్స్, లండన్*

*నాలుగో టెస్ట్ - జులై 23-27, వేదిక: ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్*

*ఐదో టెస్ట్ - జులై 31- ఆగస్ట్ 4, వేదిక: కెన్నింగ్టన్ ఓవల్, లండన్*

## ముందుగానే ఇంగ్లండ్‌కు రాహుల్




ఇంగ్లండ్‌లో పరిస్థితులకు అలవాటు పడేందుకు టీమిండియా ఆటగాడు కేఎల్ రాహుల్ మిగిలిన జట్టు సభ్యులకన్నా ముందుగానే ఆ దేశానికి చేరుకోనున్నాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమ్ ఇండియా దిగ్గజ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత జట్టులో కేఎల్ రాహుల్ కీలక ఆటగాడిగా మార నున్నాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ తో అయిదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌లో రాణించాలని కేఎల్ రాహుల్ కృతనిశ్చయంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు ప్రధాన భారత జట్టు కంటే కాస్త ముందుగానే కేఎల్ రాహుల్ ఇంగ్లండు చేరుకోనున్నాడు. ఈ బ్యాటర్ గతంలో ఆ జట్టు మీద రెండు సెంచ రీలు బాదాడు. రాహుల్ ఇప్పటివరకు 58 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో అతడి యావరేజ్ 39,57, టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇతర జట్టు సభ్యులు ముంబయి నుంచి అలస్యంగా బయలుదేరి వెళ్లనున్నారు. నిజానికి గిల్, సాయిసుదర్శన్ ఇంగ్లండ్‌లో సన్నాహక టెస్టు మ్యాచ్ ఆడతారని అంతా అనుకున్నారు. కానీ ఐపీఎల్ మ్యాచ్‌ల వల్ల అది సాధ్యం కాలేదు. దీంతో వారు ప్రధాన టెస్ట్ సిరీస్‌కు ముందు ఇంట్రా స్క్వాడ్ గేమ్‌ల్లో మాత్రమే ఆడనున్నారు.

**నేటి నుంచి రెండో అనధికార టెస్ట్**

అలాగే ఇండియా ఎ జట్టు శుక్రవారం నుంచి ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో, చివరి అనధికారిక టెస్టు ఆడనుంది. మొదటి అనధికారిక టెస్టులో ఆడని ఆకాశ్ దీప్ రెండో మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. డ్రాగా ముగిసిన మొదటి అనధి కారిక టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే.

## ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌లో జొకోవిచ్

*- రెండో అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డ్*

ప్యారిస్: సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్-2025 టోర్నమెంట్‌లో సెమీస్‌కు చేరాడు. 38 ఏళ్ల జొకోవిచ్.. అత్యంత పెద్ద వయసులో ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరిన వారిలో ఒకడిగా అరుదైన ఘనత సాధించాడు. 1968 తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌లో ఈ ఫీట్ నమోదు చేసిన తొలి ఆటగాడిగా అతడు నిలిచాడు. ఓవరాల్‌గా చూసుకుంటే.. అత్యధిక వయసులో ఫ్రెంచ్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరిన వారి జాబితాలో 2వ స్థానాన్ని దక్కించుకున్నాడు జొకోవిచ్. పాంచో గోంజెల్స్ 40 ఏళ్ల వయసులో ఫ్రెంచ్ ఓపెన్ లో నాకౌట్ మ్యాచ్ ఆడాడు. తద్వారా అత్యధిక వయసులో ఈ ఫీట్ నమోదు చేసిన ప్లేయర్‌గా ఉన్నాడు. అతడి తర్వాతి స్థానాన్ని ఇప్పుడు జొకోవిచ్ దక్కించుకున్నాడు.

క్వార్టర్‌ఫైనల్‌లో ప్రపంచ 3వ ర్యాంకర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)ని జొకోవిచ్ ఓడించాడు ఈ గెలుపుతో ఫ్రెంచ్ ఓపెన్‌లో జొకోవిచ్ 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. తద్వారా రఫెల్ నాదల్ తర్వాత ఈ ఫీట్ సాధించిన రెండో ఆటగాడిగా సెర్బియా స్టార్ నిలిచాడు. అంతేగాక ఇది అతడికి 51వ గ్రాండ్‌స్లామ్ సెమీఫైనల్ కావడం మరో విశేషం. ఈ రకంగానూ మరో రికార్డును ఖాతాలో వేసుకున్నాడు జొకోవిచ్. కాగా, అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో సెమీస్ ఫైట్‌లో అతడు ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. మొదటి సెట్‌లో డామినేషన్ చూపించిన జ్వెరెవ్ 6-4తో దానిని సొంతం చేసుకున్నాడు. అయితే తరువాత విజృంభించిన జొకోవిచ్.. అద్భుతమైన డ్రాప్ షాట్లు, సాలిడ్ డిఫెన్స్‌తో తర్వాతి మూడు సెట్లను 6-3, 6-2, 6-4 తేడాతో గెలుచుకున్నాడు. సెమీ ఫైనల్స్‌లో వరల్డ్ నంబర్ వన్ సిన్నర్ (ఇటలీ)తో తలపడనున్నాడతను.




# మళ్లీ.. అందాల రాక్షసి

మన తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి కొన్ని అండర్ రేటెడ్ క్లాసిక్ హిట్ చిత్రాల్లో అందులోని ప్రేమ కథా చిత్రాల్లో "అందాల రాక్షసి" ఒకటి. నవీన్‌చంద్ర అలాగే రాహుల్ రవీంద్రన్ ఇంకా లావణ్య త్రిపాఠి కలయికలో దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కించిన ఈ చిత్రం తెలుగు ఆడియెన్స్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుంది. దాదాపు ఒక దశాబ్దం కిత్రం వచ్చిన సినిమా అప్పట్లో మంచి ఆదరణ అందుకోలేదు కానీ ఇప్పటికీ కల్ట్ స్టేటస్ సొంతం చేసుకుంది. మరి ఈ మధ్య కాలంలో వస్తున్న రీరిలీజ్‌ల బాటలో ఈ సినిమా కూడా చేరింది. జూన్ 13 నుంచి థియేటర్స్‌లో సందడి చేసేందుకు ఈ చిత్రం సిద్ధమైంది. మరి ఈసారి ఎలాంటి రెస్పాన్స్‌ని ఈ చిత్రం అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి రథన్ సంగీతం అందించగా రాజమౌళి నిర్మాణం వహించారు.

# ఫ్లాప్‌కు నటీనటులపై నిందలా?



రీతూ వర్మ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డానీ'. రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో ఇది తెరకెక్కింది. జూన్ 6నుంచి జియో హాట్ స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రీతూవర్మ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏదైనా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద పరాజయం అందుకుంటే నటీనటులనే నిందిస్తారని ఆమె అన్నారు. అలా చేయడం ఏమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. "నాకు బాక్సాఫీస్ బిజినెస్ గురించి పెద్దగా అవగాహన లేదు. నటించే ప్రతి సినిమా తప్పకుండా విజయం సాధించాలని, నిర్మాతకు లాభాలు రావాలని ఆశిస్తాం. అలా జరగనప్పుడు బాధపడతాం. కెరీర్ ఆరంభంలో ఈ విషయంలో నేనెంతో బాధపడ్డా. కానీ, ఇప్పుడు దాని గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రాజెక్ట్ ఫ్లాప్ అయితే.. దాని గురించి ఆలోచించడం మానేసి భవిష్యత్తులో చేయనున్న సినిమాలపై దృష్టి పెడుతున్నా. నా ఫోకస్ మొత్తం యాక్టింగ్‌పైనే ఉంటుంది. ఒక నటిగా విభిన్నమైన పాత్రలు చేయాలనేది నా ఉద్దేశం. అలాగే, సినిమా అనేది అందరికీ సంబంధించిన విషయం. 24 క్రాఫ్ట్ కలిస్తేనే సినిమా రూపొందుతుంది. కాబట్టి, ఒక సినిమా ఫ్లాప్ అయితే ఏ ఒక్క వ్యక్తినో నిందించడం ఏమాత్రం కరెక్ట్ కాదు. చాలాసార్లు హీరోహీరోయిన్స్‌ని నిందిస్తుంటారు. గోల్డెన్ లెగ్ లేదా ఐరన్ లెగ్ అని ట్యాగ్స్ ఇస్తుంటారు. ఒకవేళ సినిమా హిట్ అయినా అది అందరి అదృష్టానికి సంబంధించిన విషయం" అని రీతూవర్మ అన్నారు.

## బ్లో అప్



సమంతా

# సూపర్‌హీరోగా.. లోకేశ్‌తో ఆమిర్



'విక్రమ్', 'లియో' వంటి చిత్రాలతో సినిమాటిక్ యూనివర్సును క్రియేట్ చేసి దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు లోకేశ్ కనగరాజ్. ప్రస్తుతం ఆయన రజనీకాంత్‌తో 'కూలీ' సినిమా చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆయన కొత్త ప్రాజెక్టుకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. లోకేశ్‌తో సినిమా చేస్తున్నట్టు తాజాగా ఆమీర్‌ఖాన్ ప్రకటించారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఆమిర్ ఖాన్ ఒకరు. ప్రస్తుతం ఆయన తన తదుపరి చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా తాజాగా ఆమిర్ ప్రెస్‌మీట్‌లో పాల్గొని లోకేశ్ కనగరాజ్‌తో తాను సినిమా చేస్తున్నట్టు వెల్లడించారు. ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నామని, సూపర్ హీరో జానర్లో కథ ఉంటుందని, భారీస్థాయిలో యాక్షన్ మూవీగా తీర్చిదిద్దాలనుకుంటున్నామని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ తర్వాత పట్టాలెక్కించాలనుకుంటున్నాం. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి ఇంతకుమించి ఏమీ చెప్పలేను. రెండేళ్ల తర్వాత దీని గురించి చర్చించుకుందాం" అని ఆమిర్ బదులిచ్చారు. ఇదే ఇంటర్వ్యూలో ఆయన 'పీకే 2' గురించి మాట్లాడారు. "పీకే2' పట్టాలెక్కుతుందనేది కేవలం ప్రచారం మాత్రమే. ఆ ప్రాజెక్ట్ గురించి నాకు ఎలాంటి సమాచారం లేదు. 'దాదా సాహెబ్ ఫాల్కే'పై సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నాం. తప్పకుండా సినిమా చేస్తాం. రాజ్ కుమార్ హిరాణీ, నేను ఆ పనుల్లోనే ఉన్నాం. 'మహాభారతం'పై సినిమా చేయాలనేది నా 25 ఏళ్ల డ్రీమ్. అది కేవలం సినిమా మాత్రమే కాదు. దానిని ఒక యజ్ఞంలా ఎంతో క్రమశిక్షణతో చేయాలి. అందుకు అనుగుణంగా సన్నాహాలు జరుగుతున్నాయి. నా కల నెరవేరుతుందో, లేదో తెలియదు. చూడాలి" అని ఆయన వివరించారు. బాస్కెట్‌బాల్ కోచ్ అయిన గుల్షన్ (ఆమిరాఖాన్) మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న కొంతమందిని ప్లేయర్స్ తీర్చిదిద్దాల్సి వస్తుంది? మరి గుల్షన్ వాళ్లకు ఎలా శిక్షణ ఇచ్చాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి? అన్నది 'సితారే జమీన్ పర్' కథ. జూన్ 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# వీరమల్లు.. వాయిదా పడినట్టే!



ఈనెల 12న రావాల్సిన 'హరి హర వీరమల్లు' వాయిదా పడినట్టే! కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సిని మాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతు న్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొద లైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్ర బృందం, ఆమేరకు ప్రచార కార్యక్రమా ల్ని నిర్వ హించింది. అయితే విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. పవన్‌కల్యాణ్ కథానా యకు డిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్ రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త.

## సెప్టెంబరు 25నే ఓజీ

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు సుజిత్ డైరెక్షన్‌లో వస్తున్న చిత్రం 'ఓజి'. పూర్తి యాక్షన్ థ్రిల్లర్ మూవీగా సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతుంది. ఇక సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. అయితే, ఈ చిత్ర షూటింగ్ పలు కారణాలవల్ల ఆలస్యం అవుతోంది. కాగా, ప్రస్తుతం పవన్ తన సినిమాలను ముగించే పనిలో ఉన్నాడు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' చిత్రాన్ని పూర్తి చేసిన పవన్, ఇప్పుడు ఓజి చిత్రాన్ని ముగించాలని చూస్తున్నాడు. ఈ చిత్రం షూటింగ్ ఇటీవల ముంబైలో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఇక ఇప్పుడు తరువాతి షెడ్యూల్ విజయవాడలో మొదలైంది. ఈ షెడ్యూల్‌ను జూన్ 16తో ముగించాలని.. తద్వారా ఓజి చిత్ర షూటింగ్ పూర్తవుతుందని తెలుస్తోంది. ఈ సినిమాను సెప్టెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

# సంక్రాంతి రేసులోకి రవితేజ

సంక్రాంతి పండుగంటే టాలీవుడ్‌కు ఫుల్ క్రేజ్. పండుగ సమయంలో ప్రేక్షకులకు వినోదాన్ని అందించి.. వసూళ్లు రాబట్టాలని సినీ హీరోలు, దర్శక నిర్మాతలు భావిస్తుంటారు. ఈక్రమంలో కేవలం సంక్రాంతి రోజుల్లోనే చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చాలా సినిమాలు బాక్సాఫీస్‌వద్ద సందడి చేస్తుంటాయి. ఈ క్రేజును దృష్టిలో ఉంచుకొనే ఆరునెలల తర్వాత రానున్న పండుగకు ఇప్పటినుంచే స్టార్, యువ హీరోలు సన్నద్ధమవుతున్నారు. సినిమా చిత్రీకరణ దశలో ఉండగానే రిలీజ్ సమయాన్ని ప్రకటించేసి పండక్కి పోటీ పెంచేశారు. ఇంతకీ ఆ సమయంలో రానున్న సినిమాలు ఏమిటంటే..:

**చిరంజీవి-అనిల్ రావిపూడి మూవీ:**

అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగా 157గా క్రేజీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. నయనతార కథానాయిక. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ దశలో ఉంది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో)



కనిపించనున్నారు. భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తోన్న విషయం తెలిసిందే.

**నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు':**

'అనగనగా ఒక రాజు'తో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాన్ని మారి తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని టీమ్ ఇటీవల ప్రకటించింది. అద్భుతంగా వినోదంతో నిండిన



ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. మిక్కీ జె మేయర్ స్వరాలు అందిస్తున్నారు.

**రవితేజ 76**

హీరో రవితేజ కథానాయకుడిగా కొత్త సినిమా పట్టాలెక్కింది. రవితేజ 76వ ప్రాజెక్ట్ ఇది మస్తాబు కానుంది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఇది రూపొందనుంది. సుధాకర్ చెరుకూరి నిర్మాత. గురువారం సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ తాజాగా ఒక ఆసక్తికర పోస్టర్ షేర్ చేసింది. జనవరిలో పండుగ కానుకగా తమ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు చెప్పింది. ఇలా, వరుస హీరోల చిత్రాలతో రానున్న పండుగకి బాక్సాఫీస్ వద్ద పోటీ భారీస్థాయిలోనే నెలకొంటుందని సినీప్రియులు భావిస్తున్నారు.